ప్రజావీక్షణం దినపత్రిక
విలేకర్లు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో
ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ
ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా.?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా.?
అయితే రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా
జిల్లాలు, మండలాల వారీగా నిబద్ధతతో
పని చేసే విలేకరులు కావలెను
PJV ప్రజా వీక్షణం టీవి
9866330400

# ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV
ప్రజా వీక్షణం టీవి
Subscribe

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :250 04 మంగళవారం ఆగస్టు 2026 పేజీలు : 08 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari

# రెండున్నరేళ్లలో వెయ్యి
# రొబోటిక్ శస్త్రచికిత్సలు




హైదరాబాద్,ఆగస్ట్3( ప్రజా వీక్షణం ):

నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రొబోటిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేయడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ ఘనత సాధించినందుకు నిమ్స్ డైరెక్టర్ రాహుల్ దేవరాజ్‌తో పాటు వైద్య బృందం, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ బృందానికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పం నెరవేరిందన్నారు. నిమ్స్‌లో ఇప్పటివరకు నిర్వహించిన రొబోటిక్ సర్జరీల్లో 90 శాతానికి పైగా ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా నిర్వహించడం ప్రత్యేకంగా అభినందించాల్సిన విషయమని అన్నారు. ఇటీవలే రెండు వేల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను పూర్తి చేసిన నిమ్స్, ఇప్పుడు వెయ్యి రొబోటిక్ సర్జరీల మైలురాయిని చేరుకోవటం ద్వారా కొత్త రికార్డు నెలకొల్పిందన్నారు. వైద్య రంగంలో నిమ్స్ మరిన్ని మైలురాళ్లు సాధించాలని సీఎం ఆకాంక్షించారు. ...మిగతా 2 లో...



## నిజామాబాద్ జిల్లాలో ఆస్పత్రుల అభివృద్ధి

- వైద్యరంగం బలోపేతం చేసే విధంగా చర్యలు
- అధికారులతో సమీక్షించిన మంత్రి దామోదర రాజనర్సింహ

హైదరాబాద్,ఆగస్ట్3( ప్రజా వీక్షణం ):

నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ ఆస్పత్రుల మౌలిక వసతుల అభివృద్ధి, కొత్త భవనాల నిర్మాణం, వైద్య పరికరాల అందుబాటు, అవసరమైన సిబ్బంది నియామకం, పెండింగ్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన, అందుబాటులో ఉండే వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. నిజామాబాద్ ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, జిల్లా ప్రజలకు మెరు గైన వైద్య సేవలు అందేలా అన్ని విభాగాలు సమన్వ యంతో పనిచేయాలని మంత్రి సూచించారు.

...మిగతా 2 లో...



## నిరుద్యోగులను మోసం చేసిన రేవంత్

- ఉద్యోగాల భర్తీ పేరుతో ఆటలాడుకున్నారు
- నిరుద్యోగ నియామకాలు, భృతి హామీల విస్మరణ
- యువత ఆందోళనలను పట్టించుకోని కాంగ్రెస్
- మీడియా సమావేశంలో మండిపడ్డ బిఆర్ఎస్ కెటిఆర్

హైదరాబాద్,ఆగస్ట్3( ప్రజా వీక్షణం ):

రాష్ట్రంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను సిఎం రేవంత్ రెడ్డి పూర్తి గా విస్మరించారని బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నా రు.యూత్ డిక్లరేషన్ పేరిట ప్రచా రంతో కాంగ్రెస్ ఊదర గొట్టిందని విమర్శించారు. జాబ్‌లు భర్తీ చేయకపోవడంతో ఓ యువకుడు ఆత్మ హత్యాయత్నానికి పాల్పడ్డాడని తెలిపారు.

...మిగతా 2 లో...



## కోమటిరెడ్డి రాజకీయ వైరాగ్యం

- ఆయన మాటలపై జిల్లా రాజకీయాల్లో చర్చ
- ఓటమి భయంతోనే ఈ వ్యాఖ్యలని బిఆర్ఎస్ విమర్శలు

నల్లగొండ,ఆగస్ట్3( ప్రజా వీక్షణం ):

నల్లగొండ జిల్లా రాజకీయాల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర కలకలం రేపుతున్నాయి.రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడంపై ఆయన స్పందిస్తూ తన మనసులోని మాటను బహిరంగంగా వెల్లడించారు.

...మిగతా 2 లో...

## లాల్‌దర్వాజ బోనాలకు అన్ని ఏర్పాట్లు

- జోగినిలకు ప్రత్యేక గుర్తింపు కార్డులు
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



హైదరాబాద్,ఆగస్ట్3( ప్రజా వీక్షణం ):

లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాల సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటనలు చేశారు. జోగినిలకు ప్రత్యేక గుర్తింపు, గుర్తింపు కార్డుల జారీతో పాటు భవిష్యత్తులో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ రోజు తెలంగాణ ప్రజలందరికీ శుభదినమని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల జాతర కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఈసారి భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో కొంత ఒత్తిడి ఏర్పడినా, దర్శనాలు సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేశారని చెప్పారు. జోగినిలకు ప్రత్యేక గుర్తింపు కల్పించాలని వారు కోరిన విషయాన్ని ప్రభుత్వం సానుకూ లంగా పరిశీలిస్తోందని మంత్రి వెల్లడించారు. అలాగే మున్సిపల్ ఎన్నికల్లో వారిని కో-ఆప్షన్ సభ్యులుగా తీసుకునే దిశగా కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. అమ్మవారికి సేవ చేసే వారికి మూడు శాఖల సమన్వయంతో లాల్‌దర్వాజా బోనాల సందర్భంగా మరింత మెరుగైన ఏర్పాట్లు చేస్తామని, జోగినిలకు అధికారిక గుర్తింపు కల్పించే అంశంపై సంబంధిత మంత్రితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.



## "మిస్టర్ డ్రామారావు" అంటూ కేటీఆర్ పై మంత్రి పొంగులేటి ఫైర్

- పెద్ది సుదర్శన్ రెడ్డి మరణంతో బీఆర్ఎస్ రాజకీయం చేస్తోందని ఆరోపణ
- పదేళ్లలో మంత్రి పదవి ఇవ్వకుండా అవమానించారని విమర్శ
- అధికార లాంఛనాలతో గౌరవించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని వెల్లడి
- వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు గుణపాఠం చెబుతారని వ్యాఖ్య

తెలంగాణ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దివంగత ఉద్యమ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి మరణాన్ని కేటీఆర్ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుం టున్నారని ఆరోపిస్తూ సోమవారం 'ఎక్స్' వేదికగా ఘాటు విమర్శలు చేశారు.

...మిగతా 2 లో...



## అశ్వారావుపేట అభివృద్ధే ధ్యేయం

- తన నివాసంలో అధికారులతో సమీక్ష నిర్వహించిన తుమ్మల
- ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలని సూచన
- రైతులు తక్షణమే మొక్కలను సరఫరా చేయాలని ఆదేశం

అశ్వారావుపేట నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.

...మిగతా 2 లో...



## మహంకాళి ఆలయం వద్ద జోగినిలకు అవమానం

- జోగినిలను అడ్డుకోవడంపై ఆలయం ముందు ఆందోళన
- ప్రభుత్వ నిర్లక్ష్యంపై మండిపడ్డ జోగిని శ్యామల

హైదరాబాద్,ఆగస్ట్3( ప్రజా వీక్షణం ):

ఉజ్జయిని మహంకాళి ఆలయంలో అధికారుల నిర్లక్ష్యంపై జోగిని శ్యామల ఆగ్రహం వ్యక్తం చేశారు. అవసరం వచ్చినప్పుడే జోగినిలను ప్రభుత్వం గుర్తు చేసుకుంటుందని ధ్వజమెత్తారు. బోనాల సందర్భంగా జోగినిలకు కనీస ఏర్పాట్లు కూడా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఆలయ సిబ్బంది జోగినిలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల అత్యుత్సాహం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని జోగిని శ్యామల ఆగ్రహించారు. ఉదయం నుంచే గేట్ల వద్ద పోలీసులు జోగినిలను ఎందుకు అడ్డుకుంటున్నారని నిలదీశారు. సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇవ్వకుండా జోగినిలను అవమానించారని దుయ్యబట్టారు. ఆలయ కమిటీ జోగినిలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ...మిగతా 2 లో...

## జార్ఖండ్‌లో పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీక్...

- సమగ్ర విచారణ జరపాలంటూ విద్యార్థుల డిమాండ్
- నిరాహారదీక్షకు దిగిన విద్యార్థులు..మద్దతుగా ఆందోళన
- ఆందోళనకు మద్దతు తెలిపన కాక్రోచ్ నేత అభిజిత్ దీప్కే

రాంచీ,ఆగస్ట్3( ప్రజా వీక్షణం ):



నీట్ పేపర్ లీక్ నిరసనలతో కొన్నిరోజుల క్రితం దేశ రాజధాని ఢిల్లీ ఉద్రిక్తంగా మారగా.. ఇప్పుడు ఝార్ఖండ్‌లో అదే పరిస్థితి కనిపిస్తోంది. ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రిలిమినరీ పరీక్షలో అవ కతవకలు చోటుచేసుకున్నాయని రాజధాని నగరం రాంచీలో ప్రారంభమైన ఆందో ళనలు ఉద్ధృతంగా మారాయి. నియామక పరీక్షను రద్దు చేయాలని, ఆ ఆరోపణలపై సీబీఐతో దర్యాప్తు జరిపించాలని, నియామక వ్యవస్థలో సంస్కరణలు చేపట్టాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ విద్యార్థి నాయకుడు దేవేంద్రనాథ్ మహతో ఆదివారం జైపాల్ సింగ్ ముండా స్టేడియంలో నిరాహార దీక్ష ప్రారంభించారు. ఈ ఆందోళనలకు కాక్రోచ్ జనతాపార్టీ మద్దతు ప్రకటించింది. జేపీఎస్‌సీ పరీక్ష ఫలితాలు గతనెల విడుదలయ్యాయి. తర్వాత ముఖ్యమంత్రిని కలిసి, పేపర్ లీక్‌పై ఆధారాలను సమర్పించాం. కొన్నివారాలుగా నిరసనలు జరుగుతున్నా.. విద్యార్థుల ఆందోళనలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం, జేపీఎస్‌సీ తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమైంది. దాంతో విద్యార్థులు నిరుత్సాహానికి గురవుతున్నారు. వారిలో మనోధైర్యాన్ని నింపేందుకు, మా పోరాటాన్ని ఉద్ధృతం చేసేందుకు నిరాహార దీక్ష ప్రారంభిస్తున్నాను.

...మిగతా 2 లో...

# సంపాదకీయం

## హామీలను మోసగిస్తున్న పాలకులు !

తెలంగాణలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఏర్పడి మూడేళు కావస్తోంది. ప్రధాన సమస్యలపై ఇప్పటికీ స్పష్టత లేకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోంది. ముఖ్యంగా ధరణి విషయంలో ఎన్నో చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పటికీ దీనిపై స్పష్టత లేదు. ఎన్ని భూములు అన్యాకాంత్రం అయ్యాయో తెలియదు. దీనిపై సమగ్ర విచారణ జరిపి చర్య తీసుకోలేదు. దేవాదాయ భూములు తెలంగాణలో వేల ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయి. కొందరు దౌర్జన్యంగా అవి పట్టాలు చేయించుకుని, రైతుభరోసా కూడా పొందుతున్నారు. ఈ భూములను స్వాధీనం చేసుకోవడంలో గత కెసిఆర్ ప్రభుత్వం, రేవంత్ ప్రభుత్వం కూడా విఫలమయ్యింది. మంత్రి కొండా సురేఖ ఉత్సవ విగ్రహంలా తయారయ్యారన్న విమర్శలు ఉన్నాయి. ఎపిలో కూడా ఇలాంటి భూములపై చంద్రబాబు ఒక్కమాటా మాట్లాడడం లేదు. ఇకపోతే కాలేశ్వరంపై విమర్శలు తప్ప ఉన్న ప్రాజెక్టును ఉపయోగించుకునే ఆలోచన చేయడంలేదు. జర్నలిస్టుల అక్రిడిటేషన్లపై గందరోగళం జరుగు తోంది. దీనిని సజావుగా పరిష్కరించడం లేదు. కోర్టుల్లో కేసులు కూడా దాఖలు అయ్యాయి. జర్నలిస్టులు ఇంటిస్థలాలు, ఆరోగ్య కార్డులు ఊసే లేదు. ఇప్పటికే ఉమ్మడి ఎపిలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి కేటాయించిన 70 ఎకరాల భూమిని కాజేసే కుట్రలు మొదలయ్యాయి. సుప్రీంకోర్టు తీర్పును బూచిగా చూపి, వేలకోట్ల విలువ చేసే భూమిని లాగేసుకుని, జర్నలిస్టులకు మొడిచేయి చూపేందుకు రంగం సిద్దం చేశారు. ఇందులో కొందరు జర్నలిస్టుల పాత్రకూడా ఉంది. జర్నలిస్టులకు అన్యాయం చేయడంలో టిడిపి ప్రభుత్వం, జగన్ ప్రభుత్వం కూడా ఎపిలో ఇదే తరహా పోకడలు సాగించింది. ఇక అన్నింటికన్నా పెద్ద సమస్య నిరుద్యోగ సమస్య. మొన్నటికి మొన్న ఢిల్లీలో కాక్రోచ్ జనతాపార్టీ ఆందోళనలకు మద్దతు తెలిపిన రాహుల్, రేవంత్ రెడ్డిలు తెలంగాణ నిరుద్యోగుల ఆందోళనలకు మాత్రం సమాధానం చెప్పడం లేదు. ఇక్కడా అలాంటి ఉద్యమం వస్తే తప్ప వీరు స్పందించేలా లేరు. క్యాలెండర్లు మారాయి కానీ కొలువులు మాత్రం రావడలేదని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారు. తెలంగాణలో ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలిస్తానన్న కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చి రెండున్నరేండ్లు దాటినా నిరుద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదు. ఇటీవలే సిఎం రేవంత్ 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు. అంటే ఆయన ఇచ్చిన హామీని ఆయనే నెరవేర్చలేదని చెబుతున్నారు. అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌కు రెండేండ్లు పూర్తయినా.. నోటిఫికేషన్లు విడుదల చేయలేదు. నోటిఫికేషన్లపై మాట తప్పిన సర్కార్ మీద నిరుద్యోగులు ఆగ్రహంగా ఉన్నారు. ఏటా జాబ్ క్యాలెండర్.. రెండు లక్షల ఉద్యోగాల భర్తీ.. నాలుగువేల రూపాయల చొప్పున నిరుద్యోగ భృతి.. ఇదీ కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ. కానీ, అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను విస్మరించింది. జాబ్ క్యాలెండర్ జాడ లేదు. నిరుద్యోగ భృతి ఊసులేదు. 'ఇదిగో మా నిబద్ధత..' అంటూ 2024 ఆగస్టు 2న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్‌ను ప్రవేశపెట్టారు. 15 రకాల నోటిఫికేషన్లు ఇస్తామని చెప్పారు. ఈ క్యాలెండర్ గడువు కూడా ముగిసింది. కానీ, అందులో పేర్కొన్న ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల కాలేదు. 2025 ఆగస్టు 2,శనివారంతో 2026 ఆగస్టు 2 కూడా గడిచిపోయింది.రెండేండ్ల గడువు పూర్తయ్యింది. అసెంబ్లీలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌కు విలువ లేకుండా పోయింది. నిరుద్యోగ యువతను తమవైపు తిప్పుకొనేం దుకు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు యూత్ డిక్లరేషన్ ప్రకటించింది. దీనిని ఎన్నికల మ్యానిఫెస్టోలో సైతం పొందుపరిచింది. కానీ, డిక్లరేషన్‌లో ప్రకటించిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. ఉద్యోగాలొచ్చే వరకు యువతకు నెలకు రూ. 4వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని కూడా కాంగ్రెస్ నేతలు మరచిపోయారు. అమ్మాయిలకు ఎలక్ట్రిక్ స్కూటీలు ఇస్తామన్న హామీని కూడా నెరవేర్చలేదు. రూ.5 లక్షల విద్యాభరోసా కార్డు, రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తామన్న హామీని పట్టించుకోలేదు. రాష్ట్రవ్యాప్తంగా ఏటా దాదాపు 9వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్ అవుతున్నట్లు అంచనాలు ఉన్నాయి. వీరితోపాటు విద్యుత్తు సంస్థలు, పలు బోర్డులు, విభాగాల్లోనూ పెద్దఎత్తున ఉద్యోగ విరమణ పొందుతున్నారు. తాజా గణాంకాల ప్రకారం పాఠశాల విద్యాశాఖలో 14వేలకుపైగా టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అంటున్నారు. యూనివర్సిటీల్లో 2వేలకుపైగా బోధన, మరో 2,800 బోధనేతర పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గురుకులాల్లో ఆరువేలు, ఆర్టీసీలో మూడువేలకుపైగా, పోలీసుశాఖలో 17వేలకుపైగా ఖాళీలున్నాయి. ఎక్సైజ్ శాఖలో వెయ్యి, అంగన్‌వాడీల్లో 15వేలకుపైగా, మైనారిటీ సంక్షేమ శాఖలో మూడువేలకుపైగా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇలా పలు శాఖల్లో పెద్దఎత్తున ఖాళీలున్నా సర్కార్ నోటిఫికేషన్లు విడుదల చేయడంలేదన్న ఆందోళన నిరుద్యోగుల్లో ఉంది. మరోవైపు రాష్ట్రంలో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉండటం గమనార్హం. మూడు లక్షల మంది రెగ్యులర్ ఉద్యోగులుంటే అంతే స్థాయిలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్నారు. దీనికి గత కెసిఆర్ ప్రభుత్వం ప్రధాన దోషిగా ప్రకటించాలి. ఇంటికో ఉద్యోగం అంటూ మోసం చేసి, అలా అనలేదని బుకాయించారు. లక్షల ఉద్యోగాలు ఇచ్చామని చెట్టుమీద ఆకులతో ఇస్తార్లు కుట్టినట్లు లెక్కలు చెప్పారు. ఏతావాతా ఎవరు అధికారంలోకి వచ్చినా తమ స్వప్రయోజనాలు తప్ప ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదని తేల్చారు. అలు కెసిఆర్, రేవంత్, చంద్రబాబు, జగన్ ఎవరైనా ప్రజలు మాటలతో బురిడీ కొట్టించడంలో ఆరితేరారు.

## "మిస్టర్ డ్రామారావు"

### అంటూ కేటీఆర్ పై మంత్రి పొంగులేటి ఫైర్

మొదటిపేజీ తరువాయి

పెద్ది సుదర్శన్ రెడ్డి జీవించి ఉన్నప్పుడు ఆయన్ని విస్మరించి, ఇప్పుడు ఆయన మరణంపై రాజకీయం చేస్తున్న 'మిస్టర్ డ్రామారావు' కేటీఆర్ అంటూ పొంగులేటి మండిపడ్డారు.పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం, ఉద్యమకారుడైన పెద్ది సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకుండా అవమానించిందని పొంగులేటి ఆరోపించారు. ఎమ్మెల్యేగా ఓటమి పాలైన తర్వాత ఆయనకు కనీసం రాజ్యసభ లేదా ఎమ్మెల్సీ పదవి అయినా ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. సంతోష్ రావు, దామోదర్ రావు వంటి వారికి పదవులు కట్టబెట్టిన బీఆర్ఎస్ నాయకత్వం, పెద్ది సుదర్శన్ రెడ్డిని ఎందుకు విస్మరించిందని ఆయన ప్రశ్నించారు.తమ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ది సుదర్శన్ రెడ్డిని వైద్య చికిత్స కోసం వరంగల్ నుంచి హైదరాబాద్‌కు తరలించేందుకు గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసిందని, ఆయన అంత్యక్రియలను అధికారిక పోలీసు లాంఛనాలతో నిర్వహించి గౌరవించిందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుర్తుచేశారు. ఉద్యమకారులను కేవలం ఓట్ల కోసం వాడుకుని, అధికారం, కీలక పదవులన్నీ కల్వకుంట్ల కుటుంబమే అనుభవించడం బీఆర్ఎస్‌కు అలవాటుగా మారిందని ఆయన ఆరోపించారు. మరణాలను సైతం రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్న బీఆర్ఎస్ పార్టీకి రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు మరోసారి గుణపాఠం చెప్పడం ఖాయమని పొంగులేటి ధ్వజమెత్తారు.

## నిరుద్యోగులను మోసం చేసిన రేవంత్

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో 20వేల పోలీసు ఉద్యోగాల ఖాళీలు ఉంటే.. 7 వేల పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడమేంటన్నారు. ఉద్యోగాలు అడిగితే ఎండ్రిన్ తాగి చావాలని.. ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లను క్రిమినల్ వేస్ట్ అని సీఎం అంటున్నారు. ముఖ్యమంత్రి బాధ్యత లేకుండా మాట్లాడు తున్నారని మండిపడ్డారు. సీఎం వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ స్పందించరా..? యూత్ డిక్లరేషన్‌లో కాంగ్రెస్ 24 హామీలు ఇచ్చి ఒక్కటైనా నెరవేర్చిందా..? అత్యధిక క్రిమినల్ కేసులు ఉన్న రేవంత్‌రెడ్డే క్రిమినల్ వేస్ట్ అంటూ విమర్శలు గుప్పించారుఉ. సీఎం రేవంత్ రెడ్డి ఏం చదివారో కూడా నాకు డౌటే. ఆయన ఎన్నికల నామినేషన్ పత్రం సొంతంగా నింపుకోగలరా?. ఆయన ఒక్క ఇంటర్వ్యూకైనా వెళ్లారా..?' అని కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో యువత తీవ్ర నిరాశలో ఉందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఉద్యోగ హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలోని యువత ఒక రకమైన నిర్వేదంలో ఉందన్నారు. దేశ రాజకీయాలను గమనిస్తున్న ప్రతి ఒక్కరికీ ఈ విషయం అర్థమవుతోందని.. ఎన్నికల సమయంలో యువతను వాడుకోవడం కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు అలవాటుగా మారిందన్నారు. అసెంబ్లీలో ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ ను ప్రస్తావిస్తూ.. రెండేళ్ల క్రితం కూడా ఉద్యోగాల భర్తీపై హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. ప్రచార సభల్లో ఇచ్చిన హామీలకు విలువ లేకపోయినా, కనీసం శాసనసభలో ఇచ్చిన మాటకైనా విలువ ఉండాలని అన్నారు. ఇటీవల ఖమ్మంలో వేణు అనే విద్యార్థి ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటనను ప్రస్తావించిన కేటీఆర్.. అతడు రాసిన సూసైడ్ నోట్‌లో రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు చేరే వరకు షేర్ చేయాలని పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. ఆ లేఖలో తమను కూడా ప్రస్తావించారని, అయితే అది సాధారణ సూసైడ్ నోట్ కాదని, కాంగ్రెస్ ప్రభుత్వంపై రాసిన చార్జ్‌షీట్‌లాంటిదని అన్నారు. అశోక్‌నగర్‌లో రాహుల్ గాంధీ ఇచ్చిన ఉద్యోగ హామీలను గుర్తు చేస్తూ.. ఉద్యోగాలు ఇవ్వకపోతే రాహుల్ గాంధీ ఇప్పుడు తెలంగాణకు ఎందుకు రావడం లేదు.? ఎక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందో అక్కడికి వెళ్లరు.. కానీ తమ ప్రభుత్వం లేని రాష్ట్రాల్లో మాత్రం రాజ్యాంగ పుస్తకం పట్టుకుని తిరుగుతారంటూ విమర్శించారు. చివరగా ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిజామబాద్ జిల్లాలో ఆస్పత్రుల అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి

నిజామాబాద్ జిల్లాలో ఆరోగ్య సేవల పనితీరుపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సచివాలయంలో సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులతో పాటు జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజీ, జనరల్ ఆస్పత్రి పనితీరు, రోగులకు అందుతున్న వైద్య సేవలు సహా సిబ్బంది అందుబాటు, అత్యవసర సేవల నిర్వహణ వంటి అంశాలపై మంత్రి విస్తృతంగా చర్చించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీలు), కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు(సీహెచ్‌సీలు), సబ్ సెంటర్ల ద్వారా ప్రజలకు అందుతున్న సేవల నాణ్యత, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల విస్తరణపై అధికారులను ప్రశ్నించి అవసరమైన సూచనలు చేశారు. ఆరోగ్య సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా అధికారులు కృషి చేయాలని ఆయన స్పష్టం చేశారు.

## క్రీడలలో బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థుల జయకేతనం

మంథని ప్రతినిధి, ప్రజా వీక్షణం , ఆగస్టు 03:

గత వారం రోజులుగా మంథని క్రీడామైదానంలో టి ఫైబర్, డ్రీమ్ స్టార్ట్ రైస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ క్రీడాంశాలలో మంథని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఘన విజయం సాధించారు. కబడ్డీ, కోకో, క్రికెట్, క్యారమ్స్, షటిల్ బ్యాట్మెంటన్ లలో విజయం సాధించి మండల చాంపియన్షిప్ ను కైవసం చేసుకున్నారు. సోమవారం మంథని పట్టణంలోని శ్రీలక్ష్మీ భారతి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా విజేతలకు బహుమతులను అందజేశారు. బహుమతులు పొందిన విద్యార్థులను పాఠశాలలోని కళా వేదికలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సూదాడి సుమలత, ఫిజికల్ డైరెక్టర్ కొమరోజు శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## అశ్వారావుపేట అభివృద్ధే ధ్యేయం

మొదటిపేజీ తరువాయి

దమ్మపేట మండలం గండుగులపల్లిలోని తన నివాసంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి వివిధ శాఖల అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఆయిల్ పామ్ సాగును పెద్దఎత్తున ప్రోత్సహించాలని, రైతులకు తక్షణమే మొక్కలు సరఫరా చేయాలని సూచించారు. అటవీ, రెవెన్యూ శాఖలు జాయింట్ సర్వే నిర్వహించి పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు.సీతారామ ప్రాజెక్టు కాలువల తవ్వకంలో భూసమస్యల నివారణకు సబ్ కెనాల్స్ బదులు పైప్‌లైన్ వ్యవస్థను పరిశీలించాలని సూచించారు. రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించి లక్ష ఎకరాలకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వెల్లడించారు.

## జార్ఖండ్‌లో పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీక్...

మొదటిపేజీ తరువాయి

నిందితులకు శిక్ష పడటమే మా ప్రధాన లక్ష్యం అని స్టేడియంలోని ఆందోళనకారులను ఉద్దేశించి మహతో మాట్లాడారు. పేపర్ లీక్ ఆరోపణలు, నియామక పక్రియలో అవకతవకలు, పాలనాపరమైన లోపాలతో తమ కెరీర్‌కు తీవ్రనష్టం వాటిల్లుతోందంటూ ఆ రాష్ట్రంలోని విద్యార్థులు కొన్ని వారాల క్రితం నిరసనలు ప్రారంభించారు. జేపీఎస్‌సీ, జేఎస్ఎస్‌సీ సీజీఎల్ పరీక్షలకు సంబంధించి ఓఎంఆర్ షీట్ వైరల్ అయిన తర్వాతే ప్రభుత్వం స్పందించిందని ఆందోళనకారులు విమర్శించారు. ఈ పరీక్షల విషయంలో సంస్థాగత మార్పులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. వీరికి సీజేపీ మద్దతు ప్రకటించింది. నిరసనకారులతో మాట్లాడాం. వారికి మేం అండగా ఉంటాం. వారి డిమాండ్లకు మా మద్దతు ఉంటుందని అభిజీత్ దీప్కే ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రిలిమినరీ పరీక్షలో పేపర్ లీకైనట్టు ఆరోపణలు రావడంతో అక్కడి విద్యార్థులు గత కొన్ని రోజులుగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కాక్రోచ్ జనతా పార్టీ తాజాగా ఝార్ఖండ్ విద్యార్థులకు మద్దతు ప్రకటించింది. దేశరాజధాని రాంచీలో ప్రస్తుతం విద్యార్థుల నిరసనలు మిన్నంటాయి. పేపర్ లీక్ ఉదంతంపై దర్యాప్తు జరపాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. రాంచీలోని జైపాల్ సింగ్ ముండా స్టేడియం వద్ద విద్యార్థులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. విద్యార్థి నాయకుడు దేవేంద్ర నాథ్ మహాతో ఆదివారం ఆమరణ దీక్ష ప్రారంభించారు. వారాల తరబడి నిరసన తెలుపుతున్నా ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు తీసుకోవడంలో విఫలమైందని మహాతో ఆరోపించారు. కమిషన్, ప్రభుత్వం తీరుతో విద్యార్థుల మనోవేదనకు గురవుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి తమ డిమాండ్స్‌కు ఆమోదం తెలిపే వరకూ తన దీక్ష కొనసాగుతుందని చెప్పారు. ఇటీవల జరిగిన ప్రిలిమినరీ పరీక్షను రద్దు చేయాలని కూడా ఆయన డిమాండ్ చేశారు. ఈ మధ్యకాలంలో టీడీపీఎల్ ద్వారా జరిగిన పరీక్షలను సమీక్షించాలని డిమాండ్ చేశారు. ఎగ్జామ్‌లోనైనా పేపర్ లీక్ జరుగుతూనే ఉందని ఒక విద్యార్థులు మండిపడ్డారు. ఈ విషయాలపై సీఎం హేమంత్ సోరెన్ తమతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.

## కోమటిరెడ్డి రాజకీయ వైరాగ్యం

మొదటిపేజీ తరువాయి

వచ్చే శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని నల్లగొండ ప్రజలు మాట ఇస్తేనే తాను పోటీ చేస్తానని మంత్రి కోమటిరెడ్డి స్పష్టం చేశారు. ప్రజల నుంచి అలాంటి గ్యారెంటీ లేదా హామీ లభించకపోతే తాను ఎన్నికల బరి నుంచి తప్పుకోవడానికి కూడా సిద్ధంగా ఉన్నానని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా, రాబోయే ఎన్నికల్లో తాను స్వయంగా ప్రచారానికి రాకపోయినా, నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధిని, అందించిన సేవలను చూసి ఓట్లేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు జిల్లా రాజకీయాల్లో చర్చగా మారాయి. అయితే ఓటమి భయంతోనే కోమటిరెడ్డి ముందే జాగ్రత్త పడుతున్నారని బిఆర్ఎస్ నేతలు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఎలాగూ గెలవదని, మళ్లీ అధికారంలోకి రావడం కాదుకదా, ఒక్కో నేతకు డిపాజిట్లు కూడా దక్కవని వ్యాఖ్యానించారు. అయితే సుదీర్ఘకాలం పాటు ఎమ్మెల్యేగా, మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించినప్పటికీ తనకంటూ సొంత ఇల్లు లేదా అదనపు ఆస్తులేవీ లేవని ఈ సందర్భంగా కోమటిరెడ్డి తెలిపారు. తాను ఇప్పటికీ అద్దె ఇంట్లోనే ఉంటున్నానని, కేవలం పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన భూమి మాత్రమే తనకు ఉందని వివరించారు. అధికారంలో ఉన్నా లేకున్నా తన జీవితం పూర్తిగా ప్రజాసేవకే అంకితమని, స్వార్థ రాజకీయాలకు తాను దూరమని పునరుద్ఘాటించారు.ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేయడమే తన లక్ష్యమని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. ఎస్ఎల్బీసీ సొరంగం మార్గం ద్వారా రెండు పంటలకు నీరు ఇచ్చి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని పేర్కొన్నారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతంలో ప్రతి ఎకరానికి సాగునీరు అందజేస్తామని చెప్పుకొచ్చారు. కంచనపల్లి గ్రామాన్ని మోడల్‌గా అభివృద్ధి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. దోమలపల్లి గ్రామంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేసి ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేస్తామని తెలిపారు. మూడేళ్లు నల్గొండ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. వారానికి రెండు రోజుల పాటు నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

## మహంకాళి ఆలయం వద్ద జోగినిలకు అవమానం

మొదటిపేజీ తరువాయి

పోలీసులు కనీసం జోగినిలని అని కూడా చూడకుండా బయటకు ఎందుకు నెట్టేశారని ప్రశ్నించారు. జోగినిలకు గౌరవం, ప్రత్యేక ఏర్పాట్లు కల్పించాలని ప్రభుత్వాన్ని జోగిని శ్యామల కోరారు. ఈ క్రమంలో ఉజ్జయిని మహంకాళి ఆలయం ముందు జోగినిలు సోమవారం ధర్నా చేపట్టారు. ఆదివారం బోనాల వేడుకల్లో జోగినిలను అవమానపరిచారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే జోగిని శ్యామలను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులకు జోగినిలకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. బ్యారికేడ్లు తొలగించుకుని మహంకాళి ఆలయంలోకి జోగినిలు ప్రవేశించారు. మహంకాళి ఆలయం ముందు జోగినిల ఆందోళనతో ఆలస్యంగా రంగం కార్యక్రమం ప్రారంభమైంది. జోగినిల ఆందోళనతో అమ్మవారి ఆలయం ముందు గందరగోళ వాతావరణం నెలకొంది. జోగినిలను చర్చలకు పిలిచి మంత్రి పొన్నం ప్రభాకర్, ఎండోమెంట్ ఉన్నతాధికారులు మాట్లాడారు. ఆందోళనను విరమించాలని జోగినిలను మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

# సిర్పూర్ పేపర్ మిల్స్ లో కార్మిక సంఘాల వెరిఫికేషన్ ఎన్నికలు వెంటనే నిర్వహించాలి..





### ఎఐసిసి-- మహిళా కార్యదర్శి అథిత మరియు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ గార్ల పిలుపు..

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 03 (ప్రజా వీక్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ సిర్పూర్ పేపర్ మిల్స్‌లో కార్మిక సంఘాల గుర్తింపు (వెరిఫికేషన్) ఎన్నికలను వెంటనే నిర్వహించాలని, ఆగస్టు 10న చేపట్టనున్న జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ పిలుపునిచ్చారు. సిర్పూర్ పేపర్ మిల్స్‌లో కార్మిక సంఘాల వెరిఫికేషన్ ఎన్నికల నిర్వ హణ కోసం కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు సోమవారం 76వ రోజుకు చేరుకున్న సందర్భంగా 75 మంది కార్మికులతో సామూహిక నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో భూపాల్ మాట్లాడుతూ, భారత కార్మికోద్యమ చరిత్ర, కార్మికులు సాధించుకున్న హక్కులు, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ వల్ల కార్మికులకు కలిగే నష్టాలను వివరించారు. జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు ఆగస్టు 10న నిర్వహించే జైల్ భరో కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. అలాగే, సిర్పూర్ పేపర్ మిల్స్ యాజమాన్యం హైకోర్టులో దాఖలు చేసిన కేసును వెంటనే ఉపసంహరించుకొని, కార్మిక సంఘాల గుర్తింపు (వెరిఫికేషన్) ఎన్నికల నిర్వహణకు అంగీకరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు నిర్వహించే వరకు ఉద్యమం మరింత ఉధృతంగా కొనసాగుతుందని తెలిపారు. సామూహిక నిరాహార దీక్షల ముగింపు సందర్భంగా ఆల్ ఇండియా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి శ్రీమతి ఆతిత మాట్లాడుతూ, కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాడాలని, వెరిఫి కేషన్ ఎన్నికలు జరిగే వరకు కార్మికుల పక్షాన అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ సామూహిక నిరాహార దీక్షల్లో వివిధ విభాగాలకు చెందిన కార్మికులతో పాటు సిర్పూర్ పేపర్ మిల్ మజ్దూర్ యూనియన్ ఉపాధ్యక్షులు షబ్బీర్, సహాయ కార్యదర్శులు మొగిలి వెంకటేష్, జి. మహేష్, ఆర్. రాజన్న, అబ్దుల్ నబీ, జేఏసీ నాయకులు గోలేం వెంకటేశం, గోగర్ల రాములు ,శీలం రాజా మొగిలి, ఏకే సింగ్,నానాజీ, కె. రమణయ్య, అంబాల ఓదేలు, కూషణ రాజన్న, ముంజం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అవుట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఒకటో తేదీనే వేతనాలు చెల్లించడం హర్షణీయం....ఆత్రం సుగుణక్క

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 03 (ప్రజా వీక్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ శాఖల్లో అవుట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్న ఫోర్త్ క్లాస్ ఉద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ప్రతి నెల ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ఒకటో తేదీనే వేతనాలు జమ చేయడం పట్ల డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు డీసీసీ కార్యాలయంలో ఆత్రం సుగుణక్కను ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం ముఖ్యమంత్రి చిత్రపటానికి స్వీట్లు తినిపించి సంబరాలు నిర్వహిస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఉద్యోగులు మాట్లాడుతూ, గతంలో వేతనాలు ఆలస్యంగా రావడంతో అనేక ఇబ్బందులు ఎదురయ్యేవని, ఇప్పుడు ప్రతి నెల ఒకటో తేదీనే జీతాలు జమ కావడం వల్ల కుటుంబ అవసరాలు సకాలంలో తీర్చుకునే అవకాశం కలిగిందని తెలిపారు. ఇందుకు ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఔట్సోర్సింగ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు టేకం ప్రభాకర్,అరిగేల కొట్టయ్య జిల్లా అధ్యక్షుడు,భీంరావు,బిలాజీరావు,కె. హవే,రామ్ చందర్,ఎ. భరత్,కనక తుకారాం,ప్రణయ్,ఆత్రం అర్జు,దిందార్ షావు, హీరాబాయి, రాజేశ్వరిగంగాదేవి,తారాబాయి,నాగుబాయి తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు లేక నరకయాతన.. మే షన్ కాలనీ వాసుల ఆవేదన...

**సిర్పూర్ కాగజ్ నగర్ ప్రతినిధి: ఆగస్టు 3 (ప్రజా వీ క్షణం న్యూస్ )**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా,సిర్పూర్ (టి) మండలంలోని మేషన్ కాలనీలో రోడ్డు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం కాలనీలోని రోడ్డు పూర్తిగా దెబ్బతిని గల్లీగా మారడంతో, వర్షాకాలంలో బురద మయంగా మారి రాకపోకలు దుర్భరంగా మారాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆటోలు, అంబులెన్సులు సైతం కాలనీలోకి ప్రవేశించలేని పరిస్థితి నెల కొనడంతో అత్యవసర సమయంలో రోగులను ఆసుపత్రికి తరలించడం పెద్ద సవాలుగా మారిందన్నారు. కాలనీకి అవసరమైన వెడల్పు, పొడవుతో నాణ్యమైన సీసీ రోడ్డు నిర్మించాలని పలుమార్లు పంచాయతీ అధికారులకు వినతులు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ప్రజల సమస్యలను అధికారులు తక్షణమే గుర్తించి, శాశ్వత పరిష్కారంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా, ఇప్పటి వరకు స్పందించకపోవడానికి గల కారణాలను ప్రజలకు వెల్లడించాలని వారు డిమాండ్ చేశారు.



# హెల్మెట్ ప్రాణ రక్షణ కవచం.. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

### రామన్నపేట వై జంక్షన్‌లో వాహనదారులకు ట్రాఫిక్ పోలీసుల విస్తృత అవగాహన కార్యక్రమం

### ప్రాణాలు కాపాడే రక్షణ కవచమే హెల్మెట్: స్పష్టం చేసిన పోలీస్ అధికారులు

**నందిగామ, ఆగస్టు 3 (ప్రజా వీక్షణం):**




నందిగామ పట్టణంలోని రద్దీ ప్రాంతమైన రామన్నపేట వై జంక్షన్ వద్ద ట్రాఫిక్ పోలీసులు సోమవారం రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు ప్రయాణ సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నిబంధనలు పాటించడం ద్వారానే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు సూచించారు. విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఆదేశాలు, ట్రాఫిక్ డీసీపీ షరీన్ బేగం మార్గదర్శకత్వం, ఏసీపీ చలసాని శ్రీనివాస్ మరియు నందిగామ పట్టణ సీఐ పీ శ్రీను ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగింది. ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ ఈ అవగాహన కార్యక్రమానికి నేతృత్వం వహించారు. ఈ సంద ర్భంగా అధికారులు మాట్లాడుతూ.. హెల్మెట్ అనేది కేవలం పోలీసుల చలానాల నుంచి తప్పించుకునేందుకు ధరించేది కాదని, ప్రమాదాల సమయంలో ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని స్పష్టం చేశారు. వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన హెల్మెట్‌ను ధరించాలని, అలాగే హెల్మెట్ స్ట్రాప్‌ను సరిగా బిగించుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చునే వ్యక్తి కూడా తప్పకుండా హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు. అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, రాంగ్ రూట్‌లో ప్రయాణం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ఘోర ప్రమాదాలకు ప్రధాన కారణమవు తున్నాయని హెచ్చరించారు. ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు గుర్తులు, పోలీసుల సూచనలను ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని కోరారు. అలాగే, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ ధరించాలని, మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు గట్టిగా సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాటించి, తమ కుటుంబాల క్షేమం కోసం సురక్షిత ప్రయాణానికి సహకరించాలని ఈ సందర్భంగా పోలీసులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొని వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.

# తిలకంపూడిలో ముద్దుకృష్ణమన నాయుడు కుటుంబానికి ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజి మాలదేవి పరామర్శ

**తిలకంపూడి ఆగష్టు 3( ప్రజా వీక్షణం )**



తిలకంపూడిలో ఇటీవల కన్ను మూసిన కాపు ఉద్యమ నాయకుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి ముద్దుకృష్ణమన నాయుడు నివాసానికి ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజి మాలదేవి సోమవారం నాడు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొద్ది నిమిషాల పాటు మౌనం పాటించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముద్దుకృష్ణమన నాయుడు సతీమణిని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే వారి కుమారుడిని ప్రత్యేకంగా కలిసి, “ధైర్యంగా ఉండాలని, మీ నాన్నగారి ఆశీస్సులు, దేవుడి దీవెనలు ఎల్లప్పుడూ మీ కుటుంబానికి ఉంటాయి” అంటూ ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, అభిమానులు కూడా పాల్గొన్నారు.



# కాకాని నగర్ లో ప్రెస్ మీట్ నిర్వహించిన వీరులపాడు మండల టీడీపీ నేతలు: వైసీపీ ఆరోపణలను ఖండించిన కూటమి నాయకులు

**ఎన్టీఆర్ జిల్లా, ఆగస్టు 3 (ప్రజా వీక్షణం):**

ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం పెద్దాపురం గ్రామంలో వైఎస్సార్సీపీ నాయకులు చేసిన ఆరోపణలను కూటమి నాయకులు తీవ్రంగా ఖండించారు. కొణతాలపల్లి సచివాలయ మార్పు విషయంలో వస్తున్న వదంతులపై వాస్తవాలను వెల్లడించేందుకు కాకాని నగర్ లోని శాసనసభ్యురాలి కార్యాలయంలో ప్రత్యేకంగా ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కొణతాలపల్లి గ్రామ సచివాలయం గతంలో ఊరి చివర ఒక గేటెడ్ కమ్యూనిటీలో ఉండటం వల్ల సాయంత్రం వేళల్లో అసాంఘిక కార్యకలాపాలకు ఆస్కారం ఏర్పడిందని నాయకులు తెలిపారు. ప్రజలకు మెరుగైన పరిపాలనా సౌలభ్యం అందించాలనే ఉద్దేశంతో, 2024లో వైఎస్సార్సీపీ తరఫున గెలిచిన సర్పంచ్ తీర్మానం మేరకే ఈ సచివాలయాన్ని గతంలో ఉన్న పంచాయతీ కార్యాలయానికి మార్చడం జరిగిందని స్పష్టం చేశారు. వీరులపాడు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు గ్రామాలన్నీ సంపూర్ణ ఐక్యతతో ఉన్నాయని పేర్కొన్నారు. అర్థం లేని ఆరోపణలు చేస్తూ టీడీపీ నాయకులపై బురదజూసే ప్రయత్నం చేస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

**పెద్దాపురం నాయకులకు బహిరంగ సవాల్:**

ఈ సమావేశంలో నిమ్మల రాజేంద్ర మాట్లాడుతూ పెద్దాపురం నాయకులకు బహిరంగ సవాల్ విసిరారు. గ్రామంలో వారు చేసిన అభివృద్ధి ఏంటో, మండలంలో తాము చేసిన అభివృద్ధి ఏంటో బహిరంగ చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. నందిగామలో జరుగుతున్న అభివృద్ధి పనులపై కొందరు మాట్లాడుతున్నారని, ముఖ్యంగా కేంద్రీయ విద్యాలయం మరియు ఆసుపత్రి విషయాలపై మాట్లాడే అర్హత గానీ స్థాయి గానీ



వారికి లేదని మండిపడ్డారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే వంద పడకల ఆసుపత్రి పనులు సగం పైగా పూర్తి కావడంతో పాటు, కేంద్రీయ విద్యాలయంలో అడ్మిషన్లు కూడా జరుగుతున్నాయని గుర్తుచేశారు. ఏదైనా ఆరోపణలు చేసే ముందు లేదా మాట్లాడే ముందు నిజానిజాలు తెలుసుకోవడం మంచిదని కూటమి నాయకులు హితవు పలికారు. ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో వీరులపాడు మండల కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

## మతం పేరుతో మూఢనమ్మకాలను ప్రోత్సహించి ప్రజలను దోపిడీకి గురిచేస్తున్నారు -- పిట్టల రవి సి పి ఎమ్ రాష్ట్ర నాయకులు..

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 03 (ప్రజా వీక్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ లో బీజేపీ--ఆర్ఎస్ఎస్ శక్తులు మతం పేరుతో మూఢనమ్మకాలను ప్రోత్సహిస్తూ వాటిని రాజకీయలకు ఆయుధంగా వినియోగించి ప్రజలను దోపిడీకి గురిచేస్తున్నాయని సిపిఎం రాష్ట్ర నాయకులు పిట్టల రవి విమర్శించారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 2, 3 తేదీలలో కాగజ్‌నగర్ పట్టణంలో నిర్వహించిన పార్టీ సభ్యుల శిక్షణా తరగతుల రెండవ రోజు "మతం -- మతోన్మాదం" అంశంపై ఆయన బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మతం అనేది వ్యక్తిగత విశ్వాసానికి సంబంధించిన అంశమని, కానీ బీజేపీ--ఆర్ఎస్ఎస్ మతాన్ని రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగిస్తూ సమాజంలో విద్వేషాలు పెంచుతున్నాయని ఆరోపించారు. మూఢనమ్మకాలను ప్రోత్సహించడం ద్వారా ప్రజలలో శాస్త్రీయ దృక్పథాన్ని బలహీనపరుస్తూ, అసలు ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. అదే సమయంలో పెట్టుబడిదారీ వ్యవస్థ కొద్దిమంది కార్పొరేట్ వర్గాల ప్రయోజనాల కోసం పనిచేస్తోందని, కార్మికులు, రైతులు, పేదలపై ఆర్థిక భారం పెరుగుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వ విధానాలు కార్పొరేట్ అనుకూలంగా మారడంతో సామాజిక, ఆర్థిక అసమానతలు మరింత పెరుగుతున్నాయని విమర్శించారు. మెజార్టీ , మైనార్టీ ఏ మతోన్మాదం అయినా చాలా ప్రమాదకరం అని అన్నారు. దేశ రాజ్యాంగం నిర్దేశించిన లౌకిక, ప్రజాస్వామ్య, శాస్త్రీయ విలువలను కాపాడేందుకు ప్రజలు చైతన్యవంతులై మతోన్మాదం, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడాలని, కార్మిక--రైతు ఐక్యతతో ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణా తరగతులకు క్లాస్ ప్రిన్సిపల్ గా సి పి ఎమ్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట శ్రీనివాస్ వ్యవహరించారు. సి పి ఎమ్ రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, సిపిఎం జిల్లా కార్యదర్శి కూశన రాజన్న, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్, జిల్లా కమిటీ సభ్యులు ముంజం ఆనంద్ కుమార్, గోడిసెల కార్తీక్, నేర్పల్లి అశోక్, బక్కన్న, జె రాజేందర్, గెడశీ టీకానంద్ జిల్లా నాయకులు రాజ్ కుమార్, కృష్ణమాచారి, జాడి మల్లయ్య, పద్మ, కమల, మండల నాయకులు, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.




## మున్నూరు కాపు కమ్యూనిటీ హాళ్లకు స్థలం, నిధులు మంజూరు చేయాలని వినతి.....

**సిర్పూర్ కాగజ్ నగర్ ప్రతినిధి: ఆగస్టు 3 (ప్రజా వీ క్షణం న్యూస్ )**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గ కేంద్రాల్లో మున్నూరు కాపు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించి, అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ జాతీయ మహిళా కాంగ్రెస్ కార్యదర్శి అదిత,కి సోమవారం వినతిపత్రం అందజేశారు. కాగజ్‌నగర్‌లోని ఆమె నివాసంలో మున్నూరు కాపు సంఘం (పటేల్స్) జిల్లా అధ్యక్షుడు గజ్జల లక్ష్మణ్ పటేల్ ఆధ్వర్యంలో ఈ వినతిపత్రాన్ని సమర్పించారు. ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గ కేంద్రాల్లో ఒక్కో చోట 20 గుంటల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కమ్యూనిటీ హాళ్లు నిర్మాణం ద్వారా మున్నూరు కాపు సంఘ సభ్యుల సామాజిక, సాంస్కృతిక, విద్యా, యువజన, సంక్షేమ కార్యక్రమాలకు శాశ్వత వేదికగా ఉపయోగపడతాయని తెలిపారు. ఈ వినతిపై సానుకూలంగా స్పందించిన అదిత , ప్రభుత్వ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ గజ్జల లావణ్య, జిల్లా ఉపాధ్యక్షుడు బొలిశెట్టి మహేష్, జిల్లా కార్యదర్శి అంగాల తిరుపతి, సిర్పూర్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బొలిశెటి అరుణ, అలవాల పెంటన్న, పులిశెట్టి వెంకటేష్, పార్వతి సురేష్, పెద్దింటి హనుమంతు, కారింగుల చంద్రయ్య, సాయిదాస్ అశోక్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## పొగాకు రైతు సమస్యలపై రాజకీయం తగదు: ఎంపీ పుట్టా మహేష్ కుమార్

- ఏలూరులో ప్రెస్ మీట్ మరియు ప్రజా దర్బార్ నిర్వహణ
- పొగాకు రైతులను ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త కృషి
- బ్యారల్‌కు రూ. 50 వేల వడ్డీ లేని రుణం మంజూరు

**ఏలూరు, ఆగస్టు 03:(ప్రజా వీక్షణం)**

అంతర్జాతీయ పరిణామాల వల్ల పొగాకు పంటకు ధర తగ్గి రైతులు ఇబ్బంది పడుతున్న తరుణంలో, వారికి గిట్టుబాటు ధర కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. ఏలూరు క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశం మరియు ప్రజా దర్బార్‌లో ఆయన మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడు తున్న వివిధ చర్యలను వివరించారు. అంతర్జాతీయ పరిణామాల వల్ల ఈ ఏడాది పొగాకు పంటకు ధర తగ్గి రైతులు ఇబ్బంది పడుతున్న పరిస్థితులను గమనించి గిట్టుబాటు ధర కల్పించేందుకు, వారిని వివిధ మార్గాల్లో ఆదుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా కృషి చేస్తుంటే కొన్ని పార్టీలు దీన్ని రాజకీయం చేసి లబ్ధి పొందేందుకు ప్రయత్నించడాన్ని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ఏలూరు క్యాంపు కార్యాలయంలో ఎంపీ సోమవారం ప్రజా దర్బార్, మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పొగాకు రైతులను ఆదుకునేందుకు తాను, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు అనేకసార్లు కేంద్ర వాణిజ్య మంత్రితోనూ, పొగాకు బోర్డు ఛైర్మన్, సభ్యులతో మాట్లాడినట్లు తెలిపారు. బ్రైట్ రకం పొగాకు కిలో రూ.240, మీడియం రకం పొగాకు రూ.190, లో గ్రేడ్ పొగాకు రూ.110కి తగ్గకుండా కొనుగోలు చేసేవిధంగా చర్యలు తీసుకున్నామని, దీనివల్ల ఇప్పుడిప్పుడే ధర పెరుగుతోందని ఎంపీ తెలిపారు. గత గురువారం నాడు జరిగిన పొగాకు బోర్డు సమావేశంలో కూడా కొనుగోలు కేంద్రాల్లో ధర తగ్గిపోయిన విషయాన్ని, రైతుల రుణ కష్టాలను బోర్డు దృష్టికి తీసుకువచ్చానన్న ఎంపీ, బ్యారల్ కు 50వేల వడ్డీ లేని రుణం ఇచ్చేందుకు పొగాకు బోర్డు అంగీకరించిందని చెప్పారు. దీనివల్ల "లో గ్రేడ్" పొగాకు పండించిన రైతులకు కొంతవరకూ వెసులుబాటు లభిస్తుందన్నారు. అంతేగాకుండా, ధరల లోటు భర్తీ కింద "లో గ్రేడ్", అఫ్ స్టైల్ పొగాకు రైతులకు కిలో పొగాకు రూ.20 అదనపు మద్దతు ధర ఇవ్వాలని కూడా ప్రతిపాదించామని, ముందుగా రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.10 అదనంగా ఇచ్చేందుకు నిర్ణయించామని చెప్పారు. ఇందుకోసం 100 కోట్లకు పైగా రాష్ట్ర ప్రభుత్వానికి భారం పడుతున్నప్పటికీ రైతు సంక్షేమమే లక్ష్యంగా నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. గతేడాది రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిన పొగాకు ఇప్పటికీ గోడౌన్లలోనే ఉందని, అయినప్పటికీ ఈ ఏడాది కూడా కొనుగోలు చేస్తున్నామన్నారు. ఇన్ని రకాలుగా పొగాకు రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంటే ప్రతిపక్ష పార్టీ రాజకీయం చేసి లబ్ధి పొందేందుకు ప్రయత్నించడం విచారకరం అన్నారు. రైతులు సంతోషంగా ఉండటమే తమ ధ్యేయమన్న ఎంపీ, గత రెండేళ్లు పొగాకుకు మంచి ధర వచ్చేందుకు కృషి చేసి, గరిష్టంగా కేజికి రూ. 470 వచ్చే విధంగా చేయగలిగామన్నారు. యుద్ధం, అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు బాగా లేకపోవడం, కొనుగోలుదారులు ముందుకు రాకపోవడం వంటి పరిణామాల వల్ల పంట సాగు తగ్గించుకోమని పొగాకు బోర్డు చెబుతోందన్న ఎంపీ, అనుమతి ంచినదానికంటే రైతులు అధికంగా పండించడం వల్ల సమస్యలు ఏర్పడుతున్నాయన్నారు. ఏదేమైనా, దయచేసి బోర్డు అనుమతి లేకుండా రైతులు పొగాకు నారుమడులు పోయవద్దనీ, అనుమతి ఉన్న వరకే సాగు చేయమని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. పొగాకుకు ప్రత్యామ్నాయంగా పామాయిల్ పంటపై దృష్టి పెట్టాలని ఎంపీ రైతులకు సూచించారు. ఆయిల్ పామ్ పంటకు మంచి ధర వస్తుండటంతో రైతులు సంతోషంగా ఉన్నారన్న ఎంపీ ప్రస్తుతం ఆయిల్ పామ్ గెలలకు రికార్డు స్థాయిలో టన్నుకు 24వేల వరకూ ధర పలుకుతోందన్నారు. గత ప్రభుత్వ హయంలో కేవలం 12-13 వేలు మాత్రమే ఉన్న ధర, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గత ఏడాదే 19వేలు దాటగా, ఈ ఏడాది 24 వేలకు చేరిందన్నారు. విమాన ఇంధనంలో పామాయిల్ కలిపి వాడే పరిశోధనలు విజయవంతం అవ్వడంతో భవిష్యత్తులో పామాయిల్ పంటకు ఇంకా మంచి ధర వస్తుందనీ, టన్ను 50 వేలకు చేరినా ఆశ్చర్యం లేదని, కాబట్టి పొగాకు, మామిడి రైతులు ఆయిల్ పామ్ పంటపై దృష్టి పెడితే సాగు లాభదాయకంగా ఉంటుందని ఎంపీ సూచించారు. పారిశ్రామికంగా కూడా ఏలూరు పార్లమెంట్ ను అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్న ఎంపీ, ఇటీవల 3 పరిశ్రమలను తీసుకువచ్చి శంకుస్థాపన కూడా చేయటం జరిగిందని, త్వరలో మరికొన్ని పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రజా దర్బార్ సందర్భంగా వినతిపత్రాలతో ప్రజలు, కార్యకర్తలు క్యూ కట్టడంతో ఎంపీ క్యాంపు కార్యాలయం కిక్కిరిసిపోయింది. ఆరోగ్య సమస్యతో వైద్యం కోసం వచ్చిన జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం గ్రామానికి చెందిన నంబూరు రామయ్యకు ఎంపీ 8 లక్షల విలువైన ఎల్ ఓ సీ లెటర్ అందచేసి, అతని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.




## ఉరవకొండలో వైఎస్సార్‌సీపీ నాయకుల అరెస్టులు ప్రజాస్వామ్యానికి విరుద్ధం : బత్తుల రామారావు

**నందిగామ, ఆగస్టు 3 (ప్రజా వీక్షణం):**

అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలో అధికార పార్టీ దౌర్జన్యాలు, భూ ఆక్రమణలు పెరిగిపోయాయని ఆరోపిస్తూ ఉరవకొండ తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి నిరసన కార్యక్రమం చేపట్టేందుకు సిద్ధమైన మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డిని పార్టీ కార్యాలయం వద్దనే పోలీసులు అరెస్టు చేయడాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు తీవ్రంగా ఖండించారు. అదేవిధంగా, ఈ నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలిపేందుకు వచ్చిన మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేయడం అత్యంత బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి రాజకీయ పార్టీకి, ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని బత్తుల రామారావు స్పష్టం చేశారు. అటువంటి హక్కును పోలీసులు అడ్డుకోవడం మరియు ప్రతిపక్ష నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధమని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి, వాటిని ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులపై పోలీసు వ్యవస్థను ఉపయోగించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని హితవు పలికారు. ఉరవ కొండ నియోజకవర్గంలో జరుగుతున్న భూ ఆక్రమణలు, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులకు పాల్పడిన అధికారులపై తగిన చర్యలు తీసుకోవడంతో పాటు, అదుపులోకి తీసుకున్న వై. విశ్వేశ్వరరెడ్డి మరియు గోరంట్ల మాధవ్ లను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని బత్తుల రామారావు ప్రభుత్వాన్ని కోరారు.



## మార్కెట్ ధర కంటే రూ.10 తక్కువకే బియ్యం

### ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాద్

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 3 (ప్రజా వీక్షణం)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మార్కెట్ ధర కంటే కిలోకు రూ.10 తక్కువ ధరలో నాణ్యమైన బియ్యం అందించే కార్యక్రమాన్ని చేపట్టిందని తాడేపల్లిగూడెం శాసన సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. స్థానిక చాంబర్ ఆఫ్ కామర్స్,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనాలలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బియ్యం విక్రయ కేంద్రాలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడీ భరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా బియ్యం విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 500 రైస్ మిల్ పాయింట్లు, 115 రైతు బజార్ల ద్వారా బియ్యం విక్రయాలు జరుగుతున్నాయని చెప్పారు. తాడేపల్లిగూడెం రైతు బజార్‌ను పునరుద్ధరించి మరింత సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు తక్కువ ధరకు బియ్యం అందించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుందని పేర్కొన్నారు. రైతుల నుంచి నేరుగా నాణ్యమైన బియ్యం కొనుగోలు చేసి తక్కువ ధరకు ప్రజలకు అందిస్తుందని తెలిపారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు, పీడీఎస్ ద్వారా పంపిణీ వంటి అంశాల్లో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి, కొణిదెల పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే నిర్ణయాలు తీసుకుంటున్నారని అన్నారు. వైసిపి నాయకులు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను విమర్శించడం కంటే నిర్మాణాత్మక పాత్ర పోషించాలని సూచించారు. గత ప్రభుత్వంలో డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు ఇవ్వలేదని, ప్రస్తుత ప్రభుత్వం 16,500 ఉద్యోగాలు భర్తీ చేసిందని పేర్కొన్నారు. త్వరలో మరో డీఎస్సీ ద్వారా మరిన్ని ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. భోగాపురం విమానాశ్రయం, పోలవరం ప్రాజెక్టు, అమరావతి అభివృద్ధి వంటి హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చి పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణం కల్పిస్తున్నామని, తద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ప్రజలను తప్పుదోవ పట్టించే వైసిపి రాజకీయాలు సరికాదని అన్నారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని, నేరస్తులకు మద్దతు ఇవ్వడం సమాజానికి మంచిది కాదని అన్నారు. ప్రతిపక్షం అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించాలని, రాష్ట్ర అభివృద్ధి కి సహకరించాలని కోరారు. ఎవరికైనా 40 ఏళ్లకే వయసైపోతుందని చెపుతున్న జగన్, 50 ఏళ్లు దాటినా రాజకీయాలలో ఎందుకు కొనసాగుతున్నారని ఎద్దేవా చేశారు. తెలివితక్కువగా, హద్దులు దాటి మాట్లాడడం సరికాదన్నారు. మరణించిన వారి కుటుంబాన్ని పరామర్శించడం సహజమని, జైలులో ఉన్నవారిని పరామర్శించడం ఏ సంస్కృతి అని ప్రశ్నించారు. రౌడీషీటర్లకు మద్దతుగా మాట్లాడడం, కులాల పేరుతో ఉద్రిక్తతలు సృష్టించడం తగదన్నారు. అలాంటి వ్యాఖ్యలపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుందని, అధికారులపైనా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. సి.ఐ .సస్పెన్షన్ అంశాన్ని వక్రీకరించి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. మంచి వ్యక్తికి అన్యాయం జరిగితే అందరూ స్పందించాలని, సమాజానికి హాని చేసే వ్యక్తులకు మద్దతుగా ఉండటం అవసరం లేదన్నారు. ఉత్తరప్రదేశ్‌లో ప్రభుత్వం రౌడీషీటర్లపై కఠిన చర్యలు తీసుకున్నప్పటికీ ఎవరూ ప్రశ్నించలేదని అన్నారు. రాష్ట్రంలో వైసిపి నేతలు మాత్రం రౌడీషీటర్లకు మద్దతు ఇస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్షం అసెంబ్లీకి రాకుండా తన బాధ్యతను విస్మరిస్తోందని ఆరోపించారు. ప్రజా సమస్యలపై చర్చించకుండా జగన్ సొంత పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా విమర్శలు చేయడమే వైసిపి నేతల పనిగా మారిందని విమర్శించారు. ఈ కార్యక్రమాల్లో బిజెపి ఇంచార్జ్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఈత కోట తాతాజీ, తహశీల్దార్ సునీల్ కుమార్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకన్న బాబు, పలువురు రైస్ మిల్లర్లు, రైస్ ట్రేడర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావీక్షణం
దినపత్రిక

GENERAL NEWS

04 మంగళవారం ఆగస్టు 2026

5

www.prajaveekshanam.in


## విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని జన్మదిన వేడుకలు.. ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ, ఆగస్టు 3 (ప్రజా వీక్షణం):**

ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలో విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, నియోజకవర్గ పరిశీలకులు తల్లా వెంకటేష్ యాదవ్ కూటమి నేతలు, కార్యకర్తలతో కలిసి తమ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఎంపీ కేశినేని శివనాథ్ చిన్నికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని చేస్తున్న కృషిని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అభినందించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతున్న నేపథ్యంలో, ప్రజాప్రతినిధులంతా సమన్వయంతో పనిచేస్తూ నియోజకవర్గాల అభివృద్ధికి మరింత కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కూటమి నాయకత్వం, కార్యకర్తల మధ్య ఐక్యతను చాటుతూ నిర్వహించిన ఈ జన్మదిన వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఎంపీ కేశినేని చిన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు ప్రజలకు సేవ చేస్తూ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొని ఎంపీ కేశినేని శివనాథ్ చిన్నికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# యువత అసంతృప్తికి మెరుగైన ఉపాధి కల్పనే పరిష్కారం

**-హెచ్.ప్రతాప్**

భారతదేశంలో యువతలో పెరుగుతున్న అసంతృప్తి కేవలం పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలు, నియామక పరీక్షల జాప్యం లేదా పరిపాలనా వైఫల్యాలకు మాత్రమే పరిమితం కాలేదు. స్థిరమైన వేతన ఉద్యోగాల కొరత, నిరుద్యోగం, విద్య--ఉపాధి మధ్య అసమతుల్యత, నైపుణ్యాల లేమి వంటి నిర్మాణాత్మక సమస్యలు యువతలో తీవ్ర ఆందోళనకు దారితీస్తున్నాయి. పరీక్షల నిర్వహణలో పారదర్శకతను తీసుకురావడం అవసరమే అయినప్పటికీ, వ్యవస్థాగత ఉద్యోగ కొరత, నాణ్యమైన ఉపాధి అవకాశాల లేమి, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించడంలో వైఫల్యం వంటి మూల కారణాలను పరిష్కరించకుండా యువతలో పెరుగుతున్న అసంతృప్తిని నివారించడం సాధ్యం కాదు. ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా కలిగిన భారతదేశం తన జనాభా నిధి (డెమోగ్రాఫిక్ డివిడెండ్) ప్రయోజనాలను పూర్తిస్థాయిలో పొందాలంటే ఉద్యోగ కల్పన, నైపుణ్యాభివృద్ధి, సమగ్ర ఉపాధి విధానాలపై దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉంది. తాజా పాక్షిక శ్రామికశక్తి సర్వే (పీఎల్ఎఫ్ఎస్) ప్రకారం 15 సంవత్సరాలు దాటిన వారి నిరుద్యోగిత రేటు ప్రస్తుతం 5.5 శాతంగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇది 5 శాతం కాగా, పట్టణాల్లో 6.6 శాతానికి చేరుకుంది. శ్రామికశక్తి భాగస్వామ్య రేటు 54.4 శాతం మాత్రమే ఉండటం దేశ ఆర్థిక వ్యవస్థలో ఇంకా భారీ మానవ వనరులు పూర్తిగా వినియోగంలోకి రాలేదని సూచిస్తోంది. రంగాల వారీగా పరిశీలిస్తే వ్యవసాయ రంగం ఇప్పటికీ 43--44 శాతం మంది శ్రామికులకు ఉపాధి కల్పిస్తుండగా, తయారీ రంగం 12.1 శాతం, సేవారంగం 13.1 శాతం వద్ద మాత్రమే నిలిచాయి. క్రమబద్ధమైన వేతన ఉద్యోగాలు 23.6 శాతానికి పెరిగినప్పటికీ, 56.2 శాతం మంది ఇప్పటికీ స్వయం ఉపాధిపైనే ఆధారపడుతున్నారు. ఇది నాణ్యమైన ఉద్యోగాల కొరతను స్పష్టంగా తెలియజేస్తోంది. మహిళల శ్రామికశక్తి భాగస్వామ్యం గ్రామీణ ప్రాంతాల్లో 36--38 శాతం, పట్టణాల్లో 24--25 శాతం మాత్రమే ఉండటం కూడా ఆందోళనకర పరిణామమే. దేశ ఉపాధి రంగంలో ప్రధాన సమస్య విద్య--ఉపాధి అసమతుల్యత. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న యువత సంఖ్య పెరుగుతున్నప్పటికీ, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు వారికి అందడం లేదు. ఫలితంగా 15--25 సంవత్సరాల వయస్సు గల పట్టభద్రుల్లో దాదాపు 40 శాతం మంది నిరుద్యోగులుగా కొనసాగుతున్నారు. అదే సమయంలో 15--29 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతలో 25 శాతం మంది చదువు, ఉద్యోగం లేదా నైపుణ్య శిక్షణలో లేని ఎన్ఈఈటీ (నీట్) వర్గంలో ఉండటం దేశ మానవ వనరులకు పెద్ద నష్టంగా మారింది. మరోవైపు దేశ యువతలో కేవలం 5 శాతం మందికి మాత్రమే అధికారిక వృత్తి లేదా సాంకేతిక శిక్షణ లభించడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ఉద్యోగం లభించిన వారందరికీ గౌరవప్రదమైన ఉపాధి లభించడం లేదు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న లక్షలాది మందికి ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, వేతనంతో కూడిన సెలవులు వంటి కనీస హక్కులు కూడా అందడం లేదు. విశ్లేషణల ప్రకారం ప్రతి వంద మంది యువ పట్టభద్రుల్లో కేవలం నలుగురికి మాత్రమే ఉద్యోగ ఒప్పందం, సామాజిక భద్రత, వేతనంతో కూడిన సెలవు వంటి రక్షణలు ఉన్న ఉద్యోగాలు లభిస్తున్నాయి. మహిళల విషయంలో పరిస్థితి మరింత క్లిష్టంగా ఉంది. గృహ బాధ్యతలు, శిశు సంరక్షణ, సురక్షితమైన వసతి కొరత, సమాన పనికి సమాన వేతనం లేకపోవడం వల్ల మహిళల శ్రామిక భాగస్వామ్యం ఆశించిన స్థాయికి చేరడం లేదు. ఈ సమస్యలకు పరిష్కారం కోసం ఉపాధి విధానాల్లో సమగ్ర సంస్కరణలు అవసరం. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో పారిశ్రామిక కారిడార్లు, విశ్వవిద్యాలయాలు, పరిశోధనా కేంద్రాలను అనుసంధానించడం ద్వారా స్థానికంగానే నాణ్యమైన ఉద్యోగాలను సృష్టించాలి. అనిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్ (ఏవీజీసీ) వంటి డిజిటల్ రంగాల్లో ప్రత్యేక శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసి సృజనాత్మక ఉపాధికి ప్రోత్సాహం ఇవ్వాలి. పరిశ్రమల భాగస్వామ్యంతో ఐటీఐలు, పాలిటెక్నిక్‌లు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఆధునికీకరించాలి. వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ద్వారా ఉద్యోగినుల కోసం సురక్షిత హాస్టళ్లు, శిశు సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. అలాగే హరిత సాంకేతికత, పునరుత్పాదక ఇంధనం, ఆరోగ్య సేవలు, నర్సింగ్ వంటి ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉన్న రంగాల్లో యువతకు అంతర్జాతీయ ప్రమాణాల శిక్షణ అందించాలి. యువతకు కావలసింది కేవలం నిష్పాక్షికమైన పరీక్షలు మాత్రమే కాదు; ప్రతిభకు తగిన ఉద్యోగం, నైపుణ్యాలకు గుర్తింపు, గౌరవప్రదమైన జీవనోపాధి. కేవలం నిరుద్యోగిత గణాంకాలు తగ్గించడం కాకుండా నాణ్యమైన ఉపాధి కల్పించడమే ప్రభుత్వాల అసలు లక్ష్యంగా ఉండాలి. ఉద్యోగ కల్పన, నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామికీకరణ, మహిళల భాగస్వామ్యం, సాంకేతిక ఆధునికీకరణలను సమన్వయం చేసిన సమగ్ర విధానాల ద్వారానే భారతదేశం తన జనాభా నిధిని నిజమైన జాతీయ సంపదగా మలచగలదు.

## గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ఇంచార్జి ఈఓగా ఎం. రాంబాబు బాధ్యతల స్వీకరణ

**జంగారెడ్డిగూడెం ఆగస్టు 3 (ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం లోని ప్రసిద్ధ గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ఇంచార్జి కార్యనిర్వాహణాధికారిగా (ఈఓ) ఎం. రాంబాబు అదనపు పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ వారి ఆదేశాల మేరకు, మండలూరు గ్రూప్ దేవాలయంలో పనిచేస్తున్న ఎం. రాంబాబుకు అసిస్టెంట్ కమిషనర్ ఆర్.వి. చందన ఈ బాధ్యతలను అప్పజెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అల్లూరి రామకృష్ణ, సభ్యులు అన్నప్రగడ వీర రాఘవరావు, కొప్పుల నాగ సురేంద్ర, కన్నా కృష్ణ, ముప్పిడి భాను, ఒడిగళ్ళ కుమారి పాల్గొన్నారు. అలాగే ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ అబ్బిన దత్తాత్రేయ, గొట్టుముక్కల భాస్కర్ రాజు, వాసవి సాయి నగేష్, దండు ధనరాజు, కానూరు శ్రీనివాస్, యోలూరు పణికుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన ఎం. రాంబాబుతో పాటు అసిస్టెంట్ కమిషనర్ ఆర్.వి. చందనను ఘనంగా సన్మానించారు. ఆలయ అర్చకులు నల్లూరి రవికుమార్ ఆచార్యులు వేద మంత్రాలతో వేద ఆశీస్సులు అందజేశారు.



# కూటమి ప్రభుత్వం ప్రజలను, విద్యార్థులను, యువతను దారుణంగా మోసం చేస్తుంది.

**నారా లోకేష్ కు విద్యాశాఖమంత్రిగా ఉండే నైతిక హక్కు లేదు.**

**వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త వడ్డి రఘురామ్ నాయుడు**

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 3 (ప్రజా వీక్షణం)**

కూటమి ప్రభుత్వం ప్రజలను, విద్యార్థులను, యువతను దారుణంగా మోసం చేస్తుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వడ్డీ రఘురాం నాయుడు విమర్శించారు. తాడేపల్లిగూడెం పట్టణంలోని రేణుక ఫంక్షన్ హాల్లో నియోజకవర్గ స్థాయి రౌండ్ టేబుల్ సమావేశాన్ని సోమ వారం ఆయన అధ్యక్షతన నిర్వహించారు. పలు విద్యార్థి సంఘాల నాయకులు, మేధావులు, వైఎస్సార్ సీపీ, ప్రజా సంఘాల నాయకులు డీఎస్సీలో జరిగిన అక్రమాలపై సీబీఐ ఎంక్వైరీ కావాలని, కారకుడైన విద్యాశాఖ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి రూ 3 వేలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వారివారి అభిప్రాయాలను తెలియచేశారు. ఈ సందర్భంగా వడ్డి రఘురామ్ నాయుడు మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వం ప్రజలను విద్యార్థులను యువతను దారుణంగా మోసం చేస్తుందన్నారు. నారా లోకేష్ విద్యాశాఖమంత్రిగా ఉండే నైతిక హక్కు లేదన్నారు. డీఎస్సీ లో అవకతవకలు జరిగాయని తెలిసి కూడా ఎందుకు సీబీఐ ఎంక్వయిరీ వేయట్లేదని మండిపడ్డారు. మెరిట్ ను పక్కనపెట్టి స్పోర్ట్స్ కోటా ద్వారా వారికి కావాల్సిన వారికి ఉద్యోగాలిచ్చారని దుయ్యబట్టారు. తల్లికి వందనం పేరు మీద ప్రతీ విద్యార్థికి రూ15 వేలు



అందిస్తామని చెప్పి, కొన్ని కారణాలతో ఎంత మందిని మినహాయించి సొమ్ములను ఎగ్గొట్టారో ప్రజలకి చెప్పాలన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కలిగే వరకు ఇస్తానన్న నిరుద్యోగ భృతి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన ఈ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలుచేయాలన్నారు. అప్పటివరకు ఈ ప్రభుత్వం మెడలు వంచే కార్యక్రమం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున చేస్తామని వివరించారు.

# బీహార్‌లో బిజెపిక అతిపెద్ద షాక్

## బంకీపూర్ అసెంబ్లీలో ప్రశాంత్ కిశోర్ భారీ విజయం

## 30 ఏళ్ల కంచుకోటను బద్దలు కొట్టిన ప్రశాంత్

**పాట్నా,ఆగస్టు 3( ప్రజా వీక్షణం):**

బిహార్‌లో సరికొత్త రాజకీయం ఆవిష్కృతం అయ్యింది. అలాగే బిజెపికి అతిపెద్ద షాక్ తగిలింది. బంకీపూర్ శాసనసభ ఉపఎన్నికలో జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ సంచలన విజయం సాధించారు. గత 30 ఏళ్లుగా బిజెపికి కంచుకోటగా ఉన్న ఈ నియోజకవర్గంలో పీకే గెలుపు జెండా ఎగరేశారు. ప్రశాంత్ కిశోర్ తన సమీప బీజేపీ అభ్యర్థి నీరజ్ సిన్హాపై 18,953 ఓట్ల భారీ తేడాతో ఘన విజయం సాధించారు. ఉదయం కౌంటింగ్ మొదలైనప్పటి నుంచీ బీజేపీ నేత నీరజ్ కుమార్ కంటే ముందంజలో ఉన్న ప్రశాంత్ కిశోర్ ఒక్కో రౌండ్ ముగిసేసరికి తన ఆధిక్యాన్ని అంతకంతకూ పెంచుకున్నారు. పీకేకు 63,203 పోలయ్యాయి. అలానే రెండో స్థానంలో నిలిచిన బీజేపీ అభ్యర్థి నీరజ్ కుమార్ కు 44,250, మూడో స్థానంలో నిలిచిన ఆర్జేడీ అభ్యర్థి రేఖ కుమారి 14,085 ఓట్లు సాధించారు. ఈ చరిత్రాత్మక విజయం అనంతరం ప్రశాంత్ కిషోర్ మాట్లాడుతూ.. తన గెలుపు బీజేపీ హైకమాండ్‌కు ఒక బలమైన సందేశమని వ్యాఖ్యానించారు. నేర చరిత్ర కలిగిన వ్యక్తిని బిహార్ ముఖ్యమంత్రిగా చేశారని తీవ్రస్థాయిలో మండిపడిన ఆయన, సామ్రాట్ చౌదరిని వెంటనే సీఎం పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ ఉపఎన్నిక ఫలితం బిహార్ రాజకీయాల్లో సరికొత్త మార్పునకు సంకేతమని ఆయన పేర్కొన్నారు. రాజ్యసభకు ఎన్నికైన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్.. బంకీపూర్ ఎమ్మెల్యేగా రాజీనామా చేశారు. దీంతో ఆ నియోజకవర్గానికి ఉప ఎన్నిక నిర్వహించారు. బీజేపీ కంచుకోటగా పేరున్న ఈ నియోజకవర్గంలో.. 1995 నుంచి బీజేపీ అభ్యర్థులే విజయం సాధిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రశాంత్ కిశోర్ అసాధారణ విజయం సాధించడం, బీజేపీ కంచుకోటలో జేఎస్‌పీ జెండా ఎగురవేయడం యావత్ దేశం దృష్టిని ఆకర్షించింది. ప్రశాంత్ విజయంతో.. జేఎస్పీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నాయి.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు ఎబివిపి స్టూడెంట్ మార్చ్









**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 03 ( ప్రజా వీక్షణం న్యూస్)**

ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిల ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండ లో స్టూడెంట్ మార్చ్ నిర్వ హించారు. కాకతీయ యూనివర్సిటీ ఎస్డిఎల్సి నుంచి వరంగల్ కలెక్టరేట్ వరకు జరిగిన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ర్యాలీని అడ్డుకునేందుకు పోలీసు లు ప్రయత్నించగా, కలెక్ట రేట్ వద్ద ఉద్రిక్తత నెలకొం ది. అనంతరం నిరసన చేపట్టిన పలువురు ఎబి విపి కార్యకర్తలను పోలీసు లు అదుపులోకి తీసుకు న్నారు. ఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు మాట్లా డుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెం ట్, స్కాలర్‌షిప్ బకాయిల ను వెంటనే విడుదల చేయాలని, పేద విద్యార్థుల ఉన్నత విద్యకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోం దని విమర్శిస్తూ, హామీల ను అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమా లను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి రాష్ట్ర, విభాగ, జిల్లా నాయ కులు జూపల్లి దీపిక, అంబాల కిరణ్, వేల్పుల రాజ్‌కుమార్, ఆరెపల్లి సుజిత్, కార్తీక్, ప్రేమ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగింది

## పెంటపాడులో "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో వలవల మల్లికార్జునరావు (బాబ్జి)

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 3 (ప్రజా వీక్షణం)

కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు చేపట్టిన "రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమంలో భాగంగా సోమవారం తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం పెంటపాడు గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాడేపల్లిగూడెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి, ఆంధ్రప్రదేశ్ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) హాజరయ్యారు. ఆయన గ్రామంలోని ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పారదర్శక పాలన అందిస్తూ అన్ని వర్గాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కిలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న, బండారు వెంకట్రావు, పాతూరి రాంప్రసాద్ చౌదరి, నల్లమిల్లి గోపిరెడ్డి, దాసరి కృష్ణవేణి, సిర్రపరుపు వెంకట్రావు, నక్కలపూడి వీర్రాజు, చెప్పుల వాసు, శివ, సతీష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పోలవరం నియోజకవర్గ టీ ఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షుడిగా చిలక ఏసుబాబు నియామకం!

## యువ నాయుడికి ఘన సన్మానం - పార్టీ శ్రేణుల హర్షాతిరేకాలు

పోలవరం: ఆగష్టు 3(ప్రజా వీక్షణం)




తెలుగుదేశం పార్టీ (టీడీపీ) జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు యాదవ్ , ఏలూరు జిల్లా అధ్యక్షులు బడేటి చంటి, పోలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి, జగ్గంపేట నియోజకవర్గ పరిశీలకులు శీలం వెంకటేశ్వరరావు ఆశీస్సులతో పోలవరం నియోజకవర్గం టీ ఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షులుగా యువ నాయకులు చిలక ఏసుబాబు (సుబ్బు తారక్) నియమితులయ్యారు. ఈ నియామకం పట్ల నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.విద్యార్థి దశ నుంచే అంకితభావం:విద్యార్థి దశ నుండే తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాల పట్ల అంకితభావంతో, పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతూ, విద్యార్థులు - యువత సమస్యలపై పోరాడుతూ, పార్టీ బలోపేతానికి చేసిన నిస్వార్థ సేవలను గుర్తించి అధిష్టానం ఈ బాధ్యతను అప్పగించడం ఎంతో సంతోషకరమని నాయకులు తెలిపారు.మీ నాయకత్వంలో పోలవరం నియోజకవర్గంలో టీ ఎన్ ఎస్ ఎఫ్ మరింత బలోపేతం అవుతుందని, భవిష్యత్తులో మీరు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నూతన అధ్యక్షుడికి పలువురు ప్రముఖులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# కాంగ్రెస్‌లో చేరిన వైఎస్ఆర్సీపీ శ్రేణులు:

## హస్తం గూటికి ఇసుకపాడు నేతలు

కుక్కునూరు మండలం:ఆగష్టు 3(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా కుక్కునూరు పంచాయతీ పరిధిలోని ఇసుకపాడు గ్రామానికి చెందిన తమ్మిశెట్టి లక్ష్మణరావు ఆధ్వర్యంలో పలువురు నాయకులు వైఎస్ఆర్సీపీ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. స్థానిక రాజకీయాల్లో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది.మండల కాంగ్రెస్ అధ్యక్షులు గజ్జి రాజులు ఆధ్వర్యంలో ఈ పార్టీ మారే కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పోలవరం నియోజకవర్గ కోఆర్డినేటర్ బండి విజయభాస్కర్, కాంగ్రెస్‌లోకి కొత్తగా అడుగుపెట్టిన ప్రతి ఒక్కరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతంపై నాయకులు దిశానిర్దేశం చేశారు. అలాగే ఈ రాజకీయ చేరికల కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు మడకం వీరయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ వడ్డే రఘుబాబు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్థానికంగా కాంగ్రెస్ శ్రేణుల్లో ఈ చేరికలతో కొత్త జోష్ కనిపించింది.



# పెంచికల్పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 108 అంబులెన్స్ ఏర్పాటు చేయాలి.....

## ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ హరితకు వినతిపత్రం అందజేసిన సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్..

సిర్పూర్ కాగజ్ నగర్ ప్రతినిధి: ఆగస్టు 3 (ప్రజా వీక్షణం న్యూస్ )




కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 108 అంబులెన్స్ సౌకర్యం లేకపోవడంతో అత్యవసర వైద్య సేవలు అవసరమైన సమయంలో రోగులను తరలించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్ తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ హరితకు ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం సమర్పించారు .వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్ హరిత సమస్య తీవ్రతను గుర్తించి వెంటనే సంబంధిత అధికారులను పిలిపించి, పెంచికల్పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 108 అంబులెన్స్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, త్వరలోనే 108 అంబులెన్స్ సేవలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ ముత్యాలమ్మ వారికి ఆషాడం సారే సమర్పణ!

## లక్ష్మీపురంలో కన్నుల పండువగా వేడుకలు.. భక్తిశ్రద్ధలతో సారె సమర్పించిన గ్రామస్తులు

జీలుగుమిల్లి ఆగష్టు 3(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలోని లక్ష్మీపురంలో కొలువై ఉన్న గ్రామ ఇలవేల్పు శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి ఆషాడం సారే సమర్పణ కార్యక్రమం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగింది. సొసైటీ మాజీ చైర్మన్ కొల్లూరి రాంబాబు కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఈ వేడుక కన్నుల పండువగా సాగింది. ఎంతో భక్తిశ్రద్ధలతో గ్రామంలో ఉన్న ప్రధాన ఆలయాలన్నిటికీ సారెను అందించారు. ?సారెలో భాగంగా పిండి వంటలు, తీపి పదార్థాలు, నూతన వస్త్రాలు మరియు పానకాన్ని భుజాన ఎత్తుకుని, మేళతాళాలు, డప్పు వాయిద్యాలు మరియు బాణాసంచా కాల్పులతో గ్రామ వీధుల్లో భక్తులు ప్రదక్షణ చేశారు. ప్రధాన ఆలయాలన్నిటికి తిరిగి ప్రదక్షణ చేసి శ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి పండితులు మూర్తి శర్మ వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు చేసి సారెను సమర్పించిన తీరు ఆద్యంతం కన్నుల పండుగగా సాగింది.శ్రీ శ్రీ ముత్యాలమ్మ గ్రామ ఇలవేల్పుగా ప్రతి ఒక్కరిని కాపాడుకుంటుందని భక్తులు పేర్కొన్నారు. అమ్మవారికి సారె సమర్పణ వలన గ్రామం సుభిక్షంగా ఉంటుందని, పాడిపంటలు సమృద్ధిగా పండి ఆయురారోగ్యాలతో ఉంటామని సొసైటీ మాజీ చైర్మన్ కొల్లూరి రాంబాబు అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకారం అందించిన గ్రామ పెద్దలకు, మహిళలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కేతిరెడ్డి రాఘవరెడ్డి, చౌదరి రెడ్డి, అంబటి పుల్లారెడ్డి, శిలపరెడ్డి వెంకటరెడ్డి, పైడిమర్ల దుర్గారెడ్డి, ఎర్రమల సత్యనారాయణ, దూసరి లోకేష్‌తో పాటు మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# బంజారా భజరంగీ భేరి సంఘం ఆధ్వర్యంలో కృష్ణాపురం అంగన్వాడీ కేంద్రానికి చాపల పంపిణీ

కృష్ణాపురం, ఆగస్టు 03 ప్రజా వీక్షణం

బంజారా భజరంగీ భేరి సంఘం ఆధ్వర్యంలో సోమవారం కృష్ణాపురం అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థుల కోసం చాపలను పంపిణీ చేయడం జరిగింది. బంజారా భజరంగీ భేరి మండల, యూత్ ప్రధాన కార్యదర్శి భూక్యా దుర్గారావు నాయక్ తమ స్వయంత ఆర్థిక సహకారంతో ఈ చాపలను అందజేశారు.ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి భూక్యా వేణుగోపాల్ మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాలు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి గట్టి పునాదులు వేయాలని, బాల్యంలో వారిలో కలిగించే ఆసక్తులే భవిష్యత్తులో వారి ప్రత్యేకతలుగా మారుతాయని అభిప్రాయపడ్డారు.సోషల్ మీడియా మండల కన్వీనర్ లావుడియా నాగేంద్ర మాట్లాడుతూ.. ఆటలు, పాటల ద్వారా చిన్ననాటి నుండే పిల్లల్లో విద్య పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు నైతిక, మానవీయ విలువలను అంగన్వాడీ కేంద్రాలు నేర్పుతున్నాయని కొనియాడారు.పాల్గొన్న ప్రముఖులు:ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ హాసవత్ రావమ్మ, అంగన్వాడీ హెల్పర్ భూక్యా ధనలక్ష్మితో పాటు లావుడియా దుర్గారావు, జరబల చిన్న కేశవరావు, హాసవత్ వెంకటేశ్వరరావు, తేజావత్ రామకృష్ణ, జరబల రామకోటి, జరబల ప్రశాంత్, జరబల ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.



# ఫాతిమా, దర్గా ఫ్లైఓవర్లు పూర్తి చేయాలి సీపీఎం

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 03 (ప్రజా వీక్షణం న్యూస్)

ఫాతిమా--కాజీపేట, దర్గా ప్రాంతాల్లో అసంపూర్తిగా ఉన్న ఫ్లైఓవర్ బ్రిడ్జిల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని సీపీఎం కాజీ పేట మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్‌లో అదనపు కలెక్టర్ ఎన్. రవికి వినతిపత్రం అందజేశారు. బ్రిడ్జిల పనులు నిలిచిపోవడంతో తీవ్ర ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు, ప్రజలకు ఇబ్బందులు ఎదురవు తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంబంధిత ఆర్ అండ్‌బీ అధికారులతో చర్చించి పనులు వేగ వంతం చేయాలని సూచించారు.




# అంబేద్కర్ భవన్ స్థలానికి సంబంధించిన సర్వే నెంబర్,వివరాలు ఇవ్వండి

## తహసీల్దార్ కి వినతి పత్రం అందజేసిన దళిత నాయకులు

బాపట్ల : ఆగష్టు 3 ( ప్రజా వీక్షణం )

బాపట్ల జిల్లా,బాపట్ల నియోజకవర్గం,కర్లపాలెం మండలంలో నిర్మాణంలో ఉన్న డాక్టర్ : బీ.ఆర్.అంబేద్కర్ భవన్ ను శుభ్రం చేసి ఆ భవన్ లో అసాంఘిక కార్యకలపాలు జరుగుతున్న నేపథ్యంలో సోమవారం సమావేశం నిర్వహించి చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో ఉంటే అంబేద్కర్ భవన్ పక్కన ఉన్నటువంటి పొలం యజమాని నిర్మాణంలో ఉన్న ఈ అంబేద్కర్ భవన్ భూమి మాది ఈ భూమిలో మీరు ఎలాంటి కార్యక్రమాలు గాని ఎలాంటి నిర్మాణాలు చేయరాదు అని తెలియజేశారు.మరి మేము తక్షణమే కర్లపాలెం తహసీల్దార్ రవీంద్ర కుమార్ కి ఈ భూమికి సంబంధించిన సర్వే నెంబర్లు,వివరాలు ఇవ్వవలసిందిగా వినతి పత్రం అందజేశారు.ఈ భూమి వివాదం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టులో మరియు జిల్లా కోర్టులో ఉందని చెపుతున్నారని,దాదాపు 4 నెలల నుంచి ప్రతి సోమవారం ఈ అంబేద్కర్ భవన్ గురించి " మా భవనం - నా హక్కు " అనే కార్యక్రమం నిర్వహిస్తున్నప్పుడు ఎలాంటి వివాదం రాలేదని,కానీ ఈరోజు ఈ అంబేద్కర్ భవన్ భూమిలో మీరు ఎలాంటి కార్యక్రమాలు,నిర్మాణాలు చేయకూడదని చెప్పడం చాలా విచారకరమైన విషయం అని,మరి సంభంధిత అధికారులు స్పందించి మా అంబేద్కర్ భవనం స్థలం మాకు కావాలని,ఈ విషయంపై మేము పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఏ విధంగా సాధించుకోవాలో కూడా ఆ విధంగా ముందుకు వెళ్తామని దళిత నాయకులు బోరుగడ్డ జీవన్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నవతరం పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు ఎస్ కె కరీం,యు.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# కాకతీయ వారసత్వ అభివృద్ధికి కేంద్రం పెద్దపీట వేయాలి

## ఎంపీ డా. కడియం కావ్య

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 03 (ప్రజా వీక్షణం న్యూస్)

పార్లమెంట్‌లో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య కాకతీయ వారసత్వ పరి రక్షణ, అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వరంగల్ కోట, వేయిస్తంభా ల గుడి, కాకతీయ కళలు, చేనేత--హస్తకళలు, పర్యా టక అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని కోరారు. కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తెలంగాణలో ఏఎస్ఐ పరిధిలోని రక్షిత కట్టడాల పరిరక్షణ పనులు అవస రాలు, నిధుల లభ్యత మేరకు కొనసాగుతున్నా యని తెలిపారు. కాకతీయ వారసత్వాన్ని ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందే లా కేంద్రం మరింత చర్యలు తీసుకోవాలని ఎంపీ డా. కడియం కావ్య విజ్ఞప్తి చేశారు.



## ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీ సిబ్బంది ద్వారానే కొనసాగించాలి :

### ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రజిని

బాపట్ల : ఆగస్టు 3 ( ప్రజా వీక్షణం )

బాపట్ల ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఏపీఎస్ఆర్టీసీ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు సోమవారం బాపట్ల జిల్లా లోని 3 డిపోల ఆర్టీసీ ఉద్యోగుల నుండి సంతకాల సేకరణ చేసి జేఏసీ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా కలెక్టర్ డా:వి.వినోద్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రజిని మాట్లాడుతూ విద్యుత్ బస్సులను ఆర్టీసీ యాజమాన్యమే కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బంది ద్వారానే నిర్వహించాలని, ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడానికి వీలులేదని, స్త్రీ శక్తి పథకం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలంటే తక్షణమే 4000 కొత్త బస్సులు ప్రవేశ పెట్టాలని, ఖాళీగా ఉన్న 15000 వేల పోస్టులను భర్తీ చేయాలని, వెంటనే 12వ పి ఆర్ సి కమిషన్ వేయాలని, ఐఆర్ ప్రకటించాలని ఇప్పటివరకు ఈ ప్రభుత్వం వచ్చాక పెండింగ్లో ఉన్న ఐదు డిఎ లు వెంటనే విడుదల చేయాలని 11వ పి.ఆర్.సికి సంబంధించిన 24 నెల బకాయిలు వెంటనే ఇవ్వాలని,ఆర్టీసీని ప్రైవేట్ పరం కాకుండా కాపాడాలని వేలాదిమంది ఉద్యోగుల అభిప్రాయాన్ని సంతకాల రూపంలో తెలియపరుస్తూ వినతిపత్రం అందజేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జోనల్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు,మూడు డిపోల అధ్యక్ష కార్యదర్శులు మరియు గ్యారేజీ అధ్యక్ష కార్యదర్శులు ఇతర ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## చనిపోయిన గేదెను పరిశీలించిన అధికారులు..

దేవరకద్ర ఆగస్టు 3 ప్రజా వి క్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలోని బలు సుపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం విద్యుత్ తీగలు తగిలి ఒక గేద చనిపోవడం జరిగింది. ఈ విషయాన్ని అవార్డు కౌన్సిలర్ అరుణ చంద్రమౌళి సోమవారం అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లారు. ఆర్ ఐ శరత్ నాయక్, జిపిఓ రాజు, సంఘటన స్థలానికి వెళ్లి పంచ నమా చేశారు. ఆ రైతుకు నష్టపరిహారం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. ఆ రైతుకు నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.



## దేవాలయంలో భక్తులకు అన్నదానం..

దేవరకద్ర ఆగస్టు 3 ప్రజా విక్షణం

మండల కేంద్రంలోని స్థానిక ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయంలో సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన గౌని గోపాల్ దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి వారము ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనవాదిగా వస్తున్నది అని దీనిని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శివ నంద చారి, ఆలయ అర్చకులు నాగరాజు, నాగభూషణం,సిబ్బంది వారు భక్తులు పాల్గొన్నారు.



## హనుమకొండ ప్రజావాణిలో 252 వినతులు

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 03 (ప్రజా వీక్షణం న్యూస్)

హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి 252 వినతులు స్వీకరించారు. సంబంధిత శాఖల అధికారులు వాటిని త్వరితగతిన పరిష్కరించా లని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎన్. రవి ఆదేశించారు. ప్రజావాణి పోర్టల్లో పెం డింగ్లో ఉన్న వినతుల నూ పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమం లో అదనపు కలెక్టర్ శేషాద్రి, డీఆర్వో శ్రీనివాస్, డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.



## తల్లిపాలే శిశువుకు సంపూర్ణ ఆరోగ్యానికి తొలి వరం..

### అంగన్వాడి సూపర్వైజర్ గీత..

దేవరకద్ర, ఆగస్టు 3 ప్రజా వి క్షణం

శిశువుకు తల్లిపాలే సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే తొలి ఆహారమని, పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం ద్వారా శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడని అంగన్వాడి సూపర్వైజర్ గీత అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మండల పరిధిలోని మీనిగోని పల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రం లో తల్లిపాల వారోత్సవాలను సోమవారంనిర్వహించారు. గీత మాట్లాడుతూ శిశువు జననం అనంతరం తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అవి శిశువు ఎదుగుదలకు అవసరమైన అన్ని పోషకాలను అందిస్తాయని ఆమె అన్నారు. తల్లిపాలు తాగిన పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరిగి అనేక రకాల అంటువ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందని అన్నారు .గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవడంతో పాటు తల్లిపాలపై ఉన్న అపోహలను వీడి ప్రతి బిడ్డకు తప్పనిసరిగా తల్లిపాలు అందించాలని సూచించారు. తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో శోభ సభ్యులు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## వెల్నెస్ సెంటర్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

### ఇన్చార్జి కలెక్టర్

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 03 (ప్రజా వీక్షణం న్యూస్)

హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి పక్క నున్న వెల్నెస్ సెంటర్ను జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎన్. రవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపీ, ల్యాబ్, ఫార్మ సీ, వివిధ విభాగాలను పరి శీలించి రోగులతో మాట్లా డారు. రోగులకు ఇబ్బందు లు లేకుండా నాణ్యమైన వైద్య సేవలు, మందుల కొరత లేకుండా చూడాల ని, అవసరమైన పరీక్షలు నిర్వహించాలని అధికారు లకు ఆదేశించారు.



## వరుస బైక్ చోరీలు ఛేదించిన వరంగల్ పోలీసులు

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 03 (ప్రజా వీక్షణం న్యూస్)

వరంగల్ సీసీఎస్, కేయూ సీ పోలీసులు సంయుక్తంగా ఇద్దరు బైక్ చోరీ నిందితుల ను అరెస్టు చేసి రూ.25 లక్షల విలువైన 28 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు తెలంగాణలోని పలు జిల్లా ల్లో బైక్ చోరీలకు పాల్పడిన ట్లు విచారణలో వెల్లడైంది. స్వాధీనం చేసుకున్న వాహ నాలకు సంబంధించిన కేసులపై దర్యాప్తు కొన సాగుతుండగా, కేసును ఛేదించిన పోలీసు బృందా న్ని వరంగల్ పోలీస్ కమి షనర్ అభినందించారు.



## తల్లిపాల వారోత్సవాల సందర్బంగా పండ్లు,గిఫ్ట్స్ అందజేత

బాపట్ల : ఆగష్టు 3 ( ప్రజా వీక్షణం )

సోమవారం బాపట్ల పట్టణంలోని రాజీవ్ గాంధీ కాలనీలో ఉన్న అంగన్వాడీ పాఠశాలలో సమాజ సేవకురాలు బండ్రెడ్డి రజని తల్లి పాల వారోత్సవాల సందర్బంగా పిల్లల తల్లులకు గిఫ్ట్స్ తో పాటు పండ్లు అందజేశారు.అలాగే రజని వారితో తల్లి పాల యొక్క ప్రాధాన్యం మరియు విశిష్టత గురించి తెలియచేసి,పిల్లల యొక్క ఆరోగ్యం జాగ్రత్త లు గురించి తీసుకోవలసిన భాధ్యత తల్లి తండ్రులదే అని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వర్ధన్నపేటలో ఫుడ్ పాయిజన్

### 25 మంది విద్యార్థినులు అస్వస్థత

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 03 (ప్రజా వీక్షణం న్యూస్)

వరంగల్ జిల్లా వర్ధన్నపేట ఎస్టీ గిరిజన బాలికల ఆశ్ర మ పాఠశాలలో కలుషిత ఆహారం తినడంతో 25 మంది విద్యార్థినులు అస్వ స్థతకు గురయ్యారు. వారి ని వెంటనే వర్ధన్నపేట ప్రభు త్వ ఏరియా ఆస్పత్రికి తర లించి చికిత్స అందించారు. ఎమ్మెల్యే నాగరాజు ఆస్ప త్రిలో విద్యార్థినులను పరా మర్శించి మెరుగైన వైద్యం అందించాలని అధికారుల ను ఆదేశించారు. విద్యార్థి నుల ఆరోగ్య పరిస్థితి నిల కడగా ఉందని, ఎవరికీ ప్రాణాపాయం లేదని తెలిపారు.



## సైబర్ నేరాలపై పోలీసులకు ప్రత్యేక శిక్షణ

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 03 (ప్రజా వీక్షణం న్యూస్)



వరంగల్ కమిషనరేట్ పరిధిలోని ఎస్హెచ్వోలు, పోలీసు అధికారులకు కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్)లో సైబర్ క్రైమ్ అంశాలపై ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. సైబర్ నేరాల దర్యాప్తు, డిజిటల్ సాక్ష్యాల సేకరణ,ఆర్థిక మోసాల విచారణ,గోల్డెన్ అవర్లో స్పంద న, సైబర్ పోర్టళ్ల వినియో గం వంటి అంశాలపై అధికారులు అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమాన్ని వరంగల్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.



## ఎస్ఐఆర్ పనులు గడువులోగా పూర్తి చేయాలి

### సుదర్శన్ రెడ్డి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 03 (ప్రజా వీక్షణం న్యూస్)

ఎస్ఐఆర్ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్ర మాన్ని నిర్ణీత గడువులో గా పూర్తి చేసి, ఓటర్ల వివ రాల డిజిటలైజేషన్ను వేగ వంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించా రు. హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో ఆయన పలు సూచనలు చేశారు. హను మకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎన్. రవి జిల్లాలో ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ 98.38 శాతం పూర్తయిం దని తెలిపారు.




## ఇవేమీ కరెంటు కోతలు..

### స్పందించని అధికారులు..

### ప్రత్యేక ఫీడర్ ఏర్పాటు చేయండి..

దేవరకద్ర ఆగస్టు 3 ప్రజా విక్షణం

దేవరకద్ర మండల కేంద్రంలో ఏవే మి కరెంటు కోతలని ప్రజలు వ్యాపారులు అంటున్నారు. నియోజకవర్గం కేంద్రమైన కూడా కరెంట్ మాత్రం 24 గంటలు ఉన్న పాపన పోలేదు. ఎప్పుడు చూసినా కోతలే తప్ప కరెంటు మాత్రం సక్రమంగా ఉండడం లేదని ప్రజలు అంటున్నారు. ఎప్పుడు పడితే అప్పుడు ఇష్టం వచ్చినట్లు కరెంటు పోతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒక ఎమ్మెల్యే నియోజకవర్గంలో కరెంటు కోతలు ఈ విధంగా ఉంటే వేరే గ్రామంలో ఏ విధంగా ఉంటుందని ప్రజలు అంటున్నారు. ఫోన్ చేసినా కూడా విద్యుత్ అధికారులు స్పందించడం లేదు. అందుకు ఎమ్మెల్యే చొరవ తీసుకొని దేవర మండల కేంద్రంలో కరెంటు పోకుండా ఉండేందుకు ప్రత్యేక ఫీడర్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

GENERAL NEWS
04 మంగళవారం ఆగస్టు 2026
8
www.prajaveekshanam.in
ప్రజావీక్షణం దినపత్రిక

# ప్రశాంతత వాతావరణం లో బోనాల పండుగను జరుపుకోండి..

## ఎస్సై భాస్కర్ రెడ్డి..

దేవరకద్ర ఆగస్టు 3 ప్రజా వీక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారం జరిగే బోనాల పండుగను ప్రజలు ప్రశాంతత వాతావరణంలో జరుపుకోవాలని స్థానిక ఎస్సై భాస్కర్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, కోరారు. పండుగ సందర్భంగా సోమవారము పోచమ్మ ఆలయం వద్ద వారు సందర్శించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వారు కోరారు. బోనాల పండుగ సందర్భంగా దగ్గర నుండి అన్ని ఏర్పాటును పర్యవేక్షణ చేస్తున్నారు. వారి వెంట మాజీ దేవస్థానం చైర్మన్ నరసింహారెడ్డి, బుచ్చన్న, హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్, హమాలి సంఘం నాయకులు, ఉన్నారు.



# పంటలపై దృష్టి పెట్టిన రైతన్న లు..

## వ్యవసాయ పొలంలో వరి నాట్లు వేస్తున్న కూలీలు

దేవరకద్ర ఆగస్టు 3 ప్రజా వీక్షణం

గత రెండు మూడు రోజుల నుంచి కురిసిన వర్షాలకు రైతన్నలు పంటలపై దృష్టి పెట్టారు . రైతన్నలు వారి వారి వ్యవసాయ పొలాల వద్ద కూలీల ద్వారా వరినట్లు వేయిస్తున్నారు. కూలి పనులు లేక అనేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు వర్ణుడు కరుణించడంతో కాస్త వ్యవసాయ పొలాల వరి నాట్లు వేయడంతో తమకు కూలి పని దొరికినట్లు అయిందని కూలీలు తెలిపారు. వ్యవసాయ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.



# దళితులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి..

## దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సురేష్, కార్యదర్శి శ్రీనివాసులు , ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు జి. భార్గవి డిమాండ్..

దేవరకద్ర ఆగస్టు 3 ప్రజా వీక్షణం

దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమితి పిలుపు మేరకు మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సురేష్, కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ దళిత సామాజిక వర్గాలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రధాన డిమాండ్లు.. అంబేద్కర్ అభయహస్తం పథకం కింద ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల సంక్షేమ నిధులను వెంటనే విడుదల చేయాలి. దశాబ్దాలుగా దళితులు సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూములపై పరిమితులను తొలగించి, సంపూర్ణ యాజమాన్య హక్కులు (పట్టాలు) కల్పించాలి. బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు అందక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో దళిత కుటుంబాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి , ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించకుండా, దళితుల విద్య, ఉపాధి, మౌలిక సదుపాయాల కోసం పూర్తిస్థాయిలో విడుదల చేయాలి. నిరుపేద దళితులకు ఇండ్ల స్థలాలు కేటాయించి, తక్షణమే పట్టాలు పంపిణీ చేయాలి. డప్పు కళాకారులకు అధికారిక గుర్తింపు కార్డులు అందజేసి, నెలకు 10,000 గౌరవ వేతనం అందించాలి. స్వయం ఉపాధి, చిన్న పరిశ్రమల కోసం దరఖాస్తు చేసుకున్న ఎస్సీ లబ్ధిదారులకు పెండింగ్‌లో ఉన్న ఇండస్ట్రియల్ రుణాల సబ్సిడీలను వెంటనే విడుదల చేయాలి .ఎస్సీ కార్పొరేషన్ ద్వారా యువకులకు వెంటనే రుణాలను మంజూరు చేయాలి



ప్రభుత్వం దళితుల డిమాండ్లపై సానుకూలంగా స్పందించకపోతే రాబోయే రోజుల్లో పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని నాయకులు హెచ్చరించారు. అక్కడ జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్త కు వినతిపత్రం సమర్పించారు . అనంతరం నాగర్ కర్నూల్ జిల్లా జాయింట్ కలెక్టర్ చెన్నయ్య,కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, కోశాధికారి పత్తి ఆంజనేయులు, కౌన్సిల్ సభ్యుడు డి. వెంకట్రాములు పాల్గొన్నారు.

# ఏలూరు జిల్లాలో కలకలం .. రెడ్డిగూడెంలో ఇనుప ఖనిజం అక్రమ నిల్వలపై తహశీల్దార్ విచారణ!






కుక్కునూరు:ఆగష్టు 3(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం రెడ్డిగూడెం గ్రామంలో ఐరన్ రాళ్లు మరియు ఇనుప ఖనిజం అక్రమంగా నిల్వ చేశారనే ఆరోపణలపై అధికారుల బృందం ఉరుకులు పరుగులు పెట్టింది. ఈ వార్తలపై స్పందించిన కుక్కునూరు తహశీల్దార్ చలపతి, ఆర్ఐ రెహమాన్ తక్షణమే రంగంలోకి దిగి ఆ ప్రాంతంలో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు.సంఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు స్థానిక గిరిజనులు, వ్యవసాయదారులను విచారించారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు మాట్లాడుతూ.. తాము పొలాన్ని చదును చేసుకుంటున్న సమయంలో డోజర్‌తో తొలగించగా ఈ రాళ్లు బయటపడ్డాయని తెలిపారు. ఆ రాళ్లను ఏరి ఒకచోట కుప్పగా వేశామని, ఇవి పూర్తిగా తమ వ్యవసాయ భూమిలోనివేనని వారు తహశీల్దార్‌కు స్పష్టం చేశారు.ఈ ఘటనపై తహశీల్దార్ చలపతి మాట్లాడుతూ.. అక్కడ లభ్యమైన రాళ్లను సమగ్ర విచారణ మరియు పరీక్షల నిమిత్తం పై అధికారులకు పంపిస్తున్నట్లు వెల్లడించారు. ల్యాబ్ రిపోర్ట్ అందిన తర్వాతే తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు ఆయన పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడైనా అక్రమ ఖనిజ తవ్వకాలు లేదా నిల్వలు జరిగినట్లు తేలితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని అధికారులు ఈ సందర్భంగా గట్టి హెచ్చరికలు జారీ చేశారు.

# అవయవ దానం కు ముందుకు రండి

## బాపట్ల ప్రాంతీయ ప్రభుత్వ వైద్యశాల సూపరిటెండెంట్ డాక్టర్.కె.సిద్ధార్థ

బాపట్ల : ఆగష్టు 3 ( ప్రజా వీక్షణం )

అవయవాల లభ్యత లేక దేశవ్యాప్తంగా ప్రతిరోజు 20 మంది మరణిస్తున్నట్లు ప్రాంతీయ ప్రభుత్వ వైద్యశాల సూపర్డెంట్ మరియు అవయవదాన సంఘ జిల్లా అధ్యక్షులు డా.కే.సిద్ధార్థ చెప్పారు.అవయవదాన పక్షోత్సవాల సందర్భంగా బాపట్ల ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో 'అవయవ దాన నమోదు కేంద్రం' ఏర్పాటుకు సంబంధించిన కరపత్రాలను సోమవారం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలో 6వేల మంది అవయవదానం కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు.అవయవ దాన సంఘ జిల్లా కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు మాట్లాడుతూ..... ఈనెల 3వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల మధ్య ప్రభుత్వ వైద్యశాలలో అవయవదాన నమోదు కేంద్రం కేంద్రం పనిచేస్తుందని వివరించారు. అవయవ దానానికి స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆధార్ నెంబరు,బ్లడ్ గ్రూప్ వివరాలతో పాటు,సెల్ పోన్ తీసుకువచ్చి తమ పేరు నమోదు చేయించుకుని, ధ్రువపత్రం పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డా.శివ మనోజ్,డా.సౌందన్య,నర్సింగ్ సూపరిటెండెంట్ వరలక్ష్మీ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ఉద్యోగ భద్రతకు భరోసా ఇవ్వాలి





## 15 నెలల పెండింగ్ జీతాలు విడుదల చేయాలని భూ భారతి ఉద్యోగుల వినతి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్

ఆగస్టు 03 (ప్రజా వీక్షణం న్యూస్)

భూ భారతి ఉద్యోగుల భద్ర తకు భరోసా కల్పించడం తో పాటు 15 నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనా లను వెంటనే విడుదల చేయాలని కోరుతూ హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ కు భూ భారతి ఉద్యోగుల సంఘం ప్రతి నిధులు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ని ఆరు జిల్లాల పరిధిలో 77 మండలాలకు సంబం ధించి జిల్లా కో..ఆర్డినేటర్లు, బఫర్ పోస్టులను తగ్గించే ప్రతిపాదనతో 57 మంది ఉద్యోగులు, అలాగే 636 మంది ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ (ఎఫ్‌టీఎస్)

ను

3 3 2

వ ం ద ి క ి

కుదించడం వల్ల

మరో 304 కుటుంబాలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ

నిర్ణయాన్ని

ఉపసం హరించుకుని ప్రస్తుతం విధుల్లో ఉన్న సిబ్బందినే కొనసాగించాల ని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కు వినతిపత్రం అందజేయగా, సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తా మని ఆయన హామీ ఇచ్చి నట్లు సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో భూ భారతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మంచాల సాయిరామ్, జిల్లా కార్యదర్శి ముత్తినేని సత్యనారాయణ, ఉపాధ్య క్షురాలు సోమ సాగరికతో పాటు ప్రశాంత్, శంకర్, సాయి, వివిధ మండలాల కు చెందిన ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ పాల్గొన్నారు.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com

ప్రజావీక్షణం దినపత్రిక

GENERAL NEWS

04 మంగళవారం ఆగస్టు 2026



www.prajaveekshanam.in

# ప్రజల సమస్యల పరిష్కారమే ప్రథమ లక్ష్యం: ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్





ఏలూరు ఆగస్టు 3(ప్రజా వీక్షణం)

ప్రజల సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయంగా ఏలూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో 'ప్రజల సమస్యల పరిష్కార వేదిక' (పబ్లిక్ గ్రీవాన్స్ ) కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ప్రజల నుండి నేరుగా అర్జీలు మరియు ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. బాధితులు ఎదుర్కొంటున్న సమస్యలను సానుకూలంగా విని, వాటిపై తక్షణమే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. చిన్న సమస్య కూడా పెండింగ్‌లో ఉండకూడదని, బాధితులకు సకాలంలో న్యాయం అందేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రతి ఫిర్యాదును పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాత ధోరణితో విచారించి బాధితులకు భరోసా కల్పించడమే జిల్లా పోలీస్ యంత్రాంగం యొక్క ప్రధాన లక్ష్యమని ఎస్పీ ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. పోలీస్ శాఖపై ప్రజలకు ఉండే నమ్మకాన్ని మరింత పెంచేలా సిబ్బంది పనితీరు ఉండాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలతో పోలీస్ కార్యాలయానికి వచ్చినప్పుడు వారికి తగిన గౌరవం ఇస్తూ, సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించే దిశగా జిల్లా పోలీస్ శాఖ నిరంతరం శ్రమిస్తోందని ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక మరోసారి రుజువు చేసింది.

# కోటి సత్యవతికి నివాళులు అర్పించిన తిరువీధుల

బాపట్ల : ఆగస్టు 3 ( ప్రజా వీక్షణం )

సోమవారం సీనియర్ జర్నలిస్ట్,బాపట్ల అర్బన్ బ్యాంకు వైస్ చైర్మన్ కోటి ఉమామహేశ్వరరావు తల్లి కోటి సత్యవతి పెద్దకర్మ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు,జాతీయ యానాది హక్కుల సంఘం చైర్మన్ తిరువీధుల శంకర్ ప్రసాద్ పాల్గొని నివాళులు అర్పించారు.




# తహసీల్దార్ కార్యాలయమా ... దుర్వాసన కేంద్రామా..?

## పట్టింపు లేని అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం!

జగ్గయ్యపేట:ఆగష్టు 3(ప్రజా వీక్షణం)

ప్రజలకు మెరుగైన సేవలు అందించాల్సిన ప్రభుత్వ కార్యాలయమే ఇప్పుడు అపరిశుభ్రతకు నిలయంగా మారింది. జగ్గయ్యపేట తహసీల్దార్ కార్యాలయంలో నెలకొన్న దుస్థితిపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రజల సమస్యలు పరిష్కరించి భరోసా కల్పించాల్సిన కార్యాలయమే స్వయంగా ప్రజలకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. కార్యాలయ ప్రాంగణమంతా కుక్కలు స్వేచ్ఛగా సంచరిస్తుండటంతో పనుల నిమిత్తం వచ్చే సాధారణ ప్రజలు, వృద్ధులు నానా అవస్థలు పడుతున్నారు. ఎటు చూసినా పరిశుభ్రత లోపించడంతో, అక్కడి సిబ్బంది సైతం భరించలేని దుర్వాసన మధ్యే తమ రోజువారీ విధులు నిర్వహించాల్సి వస్తోందని విమర్శలు వినిపిస్తున్నాయి.ధృవీకరణ పత్రాలు, భూ సమస్యల పరిష్కారం కోసం నిత్యం వందలాది మంది వచ్చిపోయే ఈ కార్యాలయంలో కనీస పారిశుధ్య ప్రమాణాలు పాటించకపోవడం గమనార్హం. కార్యాలయ పరిశుభ్రతపై తహసీల్దార్ పర్యవేక్షణ పూర్తిగా కొరవడిందనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి.



కనీస పారిశుద్ధ్యాన్ని కూడా నిర్వహించలేకపోతే, సామాన్యులకు మెరుగైన సేవలు ఎలా అందిస్తారని స్థానిక ప్రజలు నిలదీస్తున్నారు.అయితే, ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు ఇప్పటివరకు స్పందించలేదు. తక్షణమే అధికారులు స్పందించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని, కార్యాలయ ప్రాంగణాన్ని వెంటనే పరిశుభ్రంగా మార్చి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని జగ్గయ్యపేట ప్రజలు కోరుతున్నారు.

# ఏలూరు జిల్లాలో డి.ఆర్.సి సమావేశం...

## అధ్యక్షత వహించనున్న మంత్రి నాదెండ్ల మనోహర్!

ఏలూరు, ఆగష్టు 3:(ప్రజా వీక్షణం)



రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు ఏలూరు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన ఏలూరు జిల్లా కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశపు హాలులో ఈ నెల 4వ తేదీన జిల్లా సమీక్షా సమావేశం (డి.ఆర్.సి) జరగనుంది. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశంలో జిల్లాలో ప్రస్తుతం నెలకొన్న ఎల్నినో పరిస్థితులు, వర్షపాతం నమోదు తీరు, భూగర్భ జలాల మట్టాలపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించనున్నారు. అలాగే, 22ఏ భూముల సమస్యలు, దేవాదాయ శాఖ పరిధిలోని అంశాలతో పాటు ప్రస్తుత వరద పరిస్థితులపై సంబంధిత శాఖల అధికారులతో మంత్రి చర్చించనున్నారు. ఈ కీలక సమావేశానికి వివిధ శాఖల జిల్లా అధికారులు అందరూ హాజరుకానున్నారు.

# జర్నలిజానికి పెద్ద దిక్కు కన్నుమూత

**ప్రముఖ పాత్రికేయుడు బడుగు విజయ్ భరత్ అకాల మరణం పట్ల**

**విన్నకోట సురేష్ తీవ్ర సంతాపం**

**బాపట్లలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ కన్నుమూసిన సీనియర్ జర్నలిస్ట్, దళిత ఉద్యమకారుడు బడుగు విజయ్ భరత్**

**అట్టడుగు వర్గాల హక్కుల కోసం కలంతో గళమెత్తిన సాహసోపేత యోధుడు కోల్పోవడం పాత్రికేయ లోకానికి తీరని లోటన్న**

**అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు, బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్**

**అతను హెల్మెట్ ధరించి ఉంటే ఇవాళ మనతో ఉండేవాడు" - - హెల్మెట్ ప్రాధాన్యతను కంటతడితో వివరిస్తూ వాహనదారులకు విన్నకోట**

**సురేష్ విజ్ఞప్తి**

బాపట్ల, ఆగష్టు 03 ( ప్రజా వీక్షణం )

సమాజంలోని అన్యాయాలను నిర్భయంగా ప్రశ్నిస్తూ, అట్టడుగు వర్గాల గళమై నిరంతరం కలంతో పోరాడిన ప్రముఖ దళిత ఉద్యమకారుడు, సీనియర్ పాత్రికేయుడు బడుగు విజయ్ భరత్ (40) అకాల మరణం బాపట్ల జిల్లాతో పాటు రాష్ట్రంలోని పాత్రికేయ వర్గాలను తీవ్ర దిగ్భ్రాంతికి, శోకసంద్రంలోకి నెట్టేసింది. ఆయన అకస్మాత్తు మృతి పట్ల అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు, బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ తీవ్ర దిగ్భ్రాంతి సంతాపం వ్యక్తం చేశారు. ?గత శుక్రవారం అర్ధరాత్రి బాపట్ల పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో విజయ్ భరత్ తలకు గాయాలయ్యాయి. మెరుగైన వైద్యం కోసం గుంటూరులోని వికాస్ ఆసుపత్రికి తరలించి, అక్కడ వైద్యులు ప్రాణాలను నిలపడానికి చేసిన తీవ్ర ప్రయత్నాలు ఫలించక సోమవారం ఆయన తుది శ్వాస విడిచారు. ?యువ వయసులోనే జర్నలిజం రంగంలోకి అడుగుపెట్టిన విజయ్ భరత్.. కేవలం వార్తలు రాయడానికే పరిమితం కాకుండా, ప్రజా సమస్యల పరిష్కారమే తన జీవిత ధ్యేయంగా భావించి పనిచేశారని విన్నకోట సురేష్ కొనియాడారు. దళిత, బహుజన హక్కుల పరిరక్షణ కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జరిగిన ప్రతి సామాజిక ఉద్యమంలోనూ ఆయన ముందుండి నడిచారన్నారు.పాలకుల నిర్లక్ష్యాన్ని,వ్యవస్థలోని లోపాలను తన పదునైన కలంతో నిర్భయంగా ఎత్తి చూపుతూ ప్రజల పక్షాన నిలిచారు. నిత్యం ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలను ఎలుగెత్తి చాటడంలో ఆయన చూపిన అంకితభావం,తెగువ ఎంతోమంది యువ జర్నలిస్టులకు ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయని ప్రశంసించారు.ఈ సందర్భంగా హెల్మెట్ ప్రాధాన్యత గురించి విన్నకోట సురేష్ అత్యంత భావోద్వేగంతో మాట్లాడుతూ. బైక్ నడిపే ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలి. ఒకవేళ ఆ రోజు భరత్ హెల్మెట్ పెట్టుకున్నట్లయితే.. ఈరోజు మన ముందు ఎంతో హాయిగా, ఆనందంగా,మనతో కలిసి జీవిస్తూ ఉండేవాడు.చిన్న నిర్లక్ష్యం ఎంత పెద్ద ప్రాణాలను బలి తీసుకుంటుందో తలచుకుంటే గుండె తరుక్కుపోతోంది ?అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పాత్రికేయ మిత్రుల ందరూ, యువత ప్రతి ఒక్క వాహనదారుడు తమ కుటుంబాల కోసం, ప్రాణాల రక్షణ కోసం విధిగా హెల్మెట్ ధరించి మాత్రమే వాహనాలు నడపాలని ఆయన చేతులు జోడించి వినమ్రంగా అభ్యర్థించారు.మృతునికి భార్య, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. కుటుంబానికి సర్వస్వమైన విజయ్ భరత్ ఇలా అకస్మాత్తుగా రోడ్డు ప్రమాద రూపంలో దూరం కావడం ఆ కుటుంబాన్ని కోలుకోలేని దెబ్బతీసిందని విన్నకోట సురేష్ ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే పెద్ద దిక్కును కోల్పోయి రోడ్డున పడిన ఆ పసిపిల్లల కుటుంబాన్ని



ప్రభుత్వం,ప్రజాప్రతినిధులు, దాతలు అన్ని విధాలా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ?విజయ్ భరత్ భౌతిక రూపంలో మన మధ్య లేకపోయినా, ఆయన రాసిన ప్రతి అక్షరం, చేసిన ప్రతి పోరాటం సమాజంలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొంటూ.. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఈ దుర్భర పరిస్థితిని ఎదుర్కొనే అపారమైన మనోధైర్యాన్ని ప్రసాదించాలని విన్నకోట సురేష్ ప్రార్థించారు.

# టి యు డబ్ల్యూ జె..ఐ జె యులు లో మేము లేము..

దేవరకద్ర ఆగస్టు 3 ప్రజా వీక్షణం

దేవరకద్ర మండల టి యు డబ్ల్యూ జె ఐ జె యు జర్నలిస్టు సంఘంలో మేము లేమని మేము కేవలం టి యు డబ్ల్యూ జె 143 లో సభ్యత్వం తీసుకోవడం జరిగిందని మండలానికి చెందిన జర్నలిస్టులు షఫీ, రాజేంద్ర గౌడ్, సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొందరు కావాలని తమ పేర్లను బలవంతంగా ఆ కమిటీలో చేర్చుకోవడం జరిగిందని వారు తెలిపారు. మేము ఎప్పటి టి యు డబ్ల్యూ జే 143 లో ఉంటామని వారు తెలిపారు. టి యు డబ్ల్యూ జె.. ఐజేయుతో ఎటువంటి సంబంధం లేదని వారు చెప్పారు. ఈ విషయాన్ని అధ్యక్షుడు చంద్రశేఖర్ ఉపాధ్యక్షుడు ప్రాణేష్ చారికి తెలిపారు.

# ఇవేమీ కరెంటు కోతలు..

## స్పందించని అధికారులు..

## ప్రత్యేక ఫీడర్ ఏర్పాటు చేయండి..

దేవరకద్ర ఆగస్టు 3 ప్రజా విక్షణం

దేవరకద్ర మండల కేంద్రంలో ఏవే మి కరెంటు కోతలని ప్రజలు వ్యాపారులు అంటున్నారు. నియోజకవర్గం కేంద్రమైన కూడా కరెంట్ మాత్రం 24 గంటలు ఉన్న పాపన పోలేదు. ఎప్పుడు చూసినా కోతలే తప్ప కరెంటు మాత్రం సక్రమంగా ఉండడం లేదని ప్రజలు అంటున్నారు. ఎప్పుడు పడితే అప్పుడు ఇష్టం వచ్చినట్లు కరెంటు పోతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒక ఎమ్మెల్యే నియోజకవర్గంలో కరెంటు కోతలు ఈ విధంగా ఉంటే వేరే గ్రామంలో ఏ విధంగా ఉంటుందని ప్రజలు అంటున్నారు. ఫోన్ చేసినా కూడా విద్యుత్ అధికారులు స్పందించడం లేదు. అందుకు ఎమ్మెల్యే చొరవ తీసుకొని దేవర కద్ర మండల కేంద్రంలో కరెంటు పోకుండా ఉండేందుకు ప్రత్యేక ఫీడర్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

# అర్హులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలి

హుజురాబాద్, ఆగష్టు 03( ప్రజా వీక్షణం ):



ప్రజావాణి లో 26 వార్డు కౌన్సిలర్ లావణ్య వినతి ఇంట్లో ఎవరికైన ఏదైనా జరిగితే ఎక్కడ ఉండాలో దిక్కు తోచని ఆ కుటుంబాలకు చేయూత అందించాలని, మున్సిపల్ పరిధిలో నిర్మాణం చేపట్టిన డబుల్ బెడ్ రూం ఇళ్లల్లో తమ వార్డు లో సొంత ఇల్లు లేని పేద ప్రజలకు ఇండ్లు కేటాయించాలని 26 వార్డు కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య వినతి పత్రం అందచేశారు. సోమవారం స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి తోపాటు మున్సిపల్ కమిషనర్ కు వార్డు లో అద్దె ఇళ్ల లో నివాసం ఉంటున్న పలువురు పేర్ల తో కూడిన దరఖాస్తు ను ప్రజావాణి లో అందచేశారు. తమ వార్డు లో 45 మంది గత ప్రజాపాలన లో భాగంగా దరఖాస్తు చేసుకోగా అందులో 20 కుటుంబాలకు చెందిన వారు అద్దె ఇండ్ల లో ఉంటూ దుర్భర జీవితం గడుపుతున్నారని ఆమె పేర్కొన్నారు. గతం లో భూములు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నుండి సూచిస్తుందని కొంత మంది నీ తొలగించే ప్రయత్నం చేయడం తగదన్నారు. తాతలు ముత్తాత ల నుండి ఉన్న భూములు, ఇండ్ల ను అర్హులైన లబ్ధిదారుల పై సొంతంగా ఉన్నట్లు సూచిస్తున్నాయని పేర్కొనడం తగదన్నారు. స్థానిక వార్డు లో వార్డు సభలు నిర్వహించడం తో పాటు అధికారులు స్వయంగా దరఖాస్తు దారుల ఇండ్ల ల్లోకి వచ్చి పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. వార్డు లో సభ నిర్వహించి ప్రజల్లో అర్హుల కదా! నిర్ధారించాలని కోరారు.నిజమైన లబ్ధిదారుల కు న్యాయం చేయాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు. తాము పేర్కొన్న దరఖాస్తు దారులకు ఎలాంటి ఇండ్లు, స్థలాలు లేవని స్పష్టం చేశారు. ఇందుకోసం వార్డు సభ నిర్వహించాలని ప్రజల సమక్షంలో దర్యాప్తు చేపట్టాలని కోరారు. 26 వార్డు లో ఇండ్లు స్వంతం గా ఉంటే మున్సిపల్ లో ఇల్లు, నల్ల పన్నులు చెల్లించే పేర్లు మున్సిపల్ సిబ్బంది అధీనం లో నీ ఉంటాయని, కనీసం ఆ కుటుంబాల పేర్ల మీద ఎక్కడైనా విద్యుత్ బిల్లు లు చెల్లించిన ఎంపిక లో పేరును తొలగించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక రిజిస్ట్రేషన్ కార్యాలయం లో కూడా ఎలాంటి సెంట్ భూములు లేవని, రాష్ట్రం లో, దేశంలో ఏ ప్రాంతంలో కూడా ఎలాంటి భూములు, ఇండ్లు, ఆస్తులు లేవని వీరి పేర్ల పై అఫిడవిట్ ఇవ్వడమే గాకుండా వారి పేర్లపై ఏమైనా ఉంటే స్వాధీనం చేసుకోవాలని వినతి చేయడం జరిగింది. తను వార్డు ప్రజల మన్నన తో 4 సార్లు ఒకే వార్డు నుండి వార్డు సభ్యులు గా కౌన్సిలర్ గా గెలుపొందామని నిజమైన అర్హులు ఇండ్లు కోల్పోవద్దని అధికారులకు వినతి చేయడం జరిగింది. తాము ఇచ్చిన వినతి పై స్పందించకుండా ఉండి, అర్హులకు ఇండ్లు రాకపోతే లబ్ధిదారుల ముందే కౌన్సిలర్ పదవికి రాజీనామా చేస్తామని ఆర్డీవో కార్యాలయం లో ప్రజావాణి కార్యక్రమంలో పేర్కొనడం జరిగింది. కావున రెవిన్యూ, మున్సిపల్ అధికారులు వార్డు లో డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబాన్ని విచారణ చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితేల ప్రణవ్ బాబు, చైర్మన్ రోంటాల సుమలత గార్ల కి వినతి పత్రం అందచేశారు.

# బి ఆర్ ఎస్ నాయకుడు గట్ల రాజిరెడ్డికి పితృవియోగం

## పరామర్శించిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్..

కొడిమ్యాల, ప్రజా వీక్షణం , జులై, 4

కొడిమ్యాల మండలంలోని తిప్పాయపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు గట్ల రాజి రెడ్డి తండ్రి గట్ల తిరుపతి రెడ్డి ఆదివారం రోజున మృతిచెందగా వారి నివాసానికి చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ సోమవారం రోజున వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతికి గల కారణాలను తెలుసుకొని గట్ల రాజి రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి తండ్రి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి, ఈ కష్ట సమయంలో భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. లిఇక్కడ స్థానిక సర్పంచ్ లాగల రాజేశం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోరండ్ల నరేందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బాసం పరశురాములు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, నాయకులు దుబ్బాక శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు



# ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ అధ్యక్షునిగా కృష్ణారెడ్డి.

కమాన్ పూర్.పెద్దపల్లి. ప్రజా వీక్షణం ఆగస్టు 3.

పెద్దపల్లి సర్కిల్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా సీనియర్ కాంట్రాక్టర్ ఏ కృష్ణారెడ్డి, ఎన్నుకున్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి ఎన్నికలను నిర్వహించుకున్నారు.ఉపాధ్యక్షునిగా చెప్పాల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎం సుధాకర్, కోశాధికారిగా ఎన్ రాజిరెడ్డి, జాయింట్ సెక్రటరీగా వి శ్రీనివాస్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా జిరాధయ్య, పిల్లి రాజు, ఎస్ గురువయ్య, గుమ్మడి అంజయ్య, డి స్రవంతి, ఎం శంకర్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ కాంట్రాక్టర్లకు ఏ ఆపద వచ్చిన అందుబాటులో ఉండి వారికి న్యాయం చేస్తానని అన్నారు. నాపై నమ్మకంతో ఈ పదవి అప్పగించినందుకు గాను సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎన్నికైన సభ్యులను పూలదండలతో శాలువతో ఘనంగా సన్మానించారు.

# గిరిజన హక్కుల కోసం పోరాడిననేత, ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్

## -జార్ఖండం ఉద్యమంతో స్వరాష్ట్రం సాధించుకున్న మహానేత

## -ప్రజల్లో చిరస్థాయిగా నిలిచి పోయిన గిరిజన నాయకుడు




శిబూ సోరెన్ ఆదివాసీ నాయకుడిగా, జార్ఖండ్ ముక్తి మోర్చా (ఓ11) స్థాపకుడిగా చేసిన కృషి రాష్ట్ర రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది. సామాన్యుల హక్కులు, ఆదివాసీ సమాజ ఉద్ధరణ కోసం అలుపెరగని పోరాటం చేశారు. రాజకీయ నాయకుడిగానే కాక, సామాజిక సంస్కర్తగా ఆయన జీవితం ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తుంది. జార్ఖండ్ రాష్ట్ర ఏర్పాటు కోసం నడిపిన ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. మూడుసార్లు జార్ఖండ్ ముఖ్యమంత్రిగా (2005లో 10 రోజులు, 2008-2009, 2009-2010) పనిచేశారు. ఆయన దుమ్కా లోక్ సభ నియోజకవర్గం నుంచి ఏకంగా ఎనిమిది సార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. 2004, 2004-2005, 2006లో కేంద్ర బొగ్గు శాఖ మంత్రిగా పనిచేశారు. జెఎంఎ పార్టీ వ్యవస్థాపక సభ్యులలో ఒకరైన శిబు సోరెన్ జనవరి 11, 1944లో నెమ్రా గ్రామంలో ఉమ్మడి బీహార్లో భాగమైన.. ప్రస్తుతం జార్ఖండ్ లో జన్మించారు. ఆయన తండ్రి షోబరన్ సోరెన్, శిబు సోరెన్కు 16 ఏళ్ల వయసున్నప్పుడు వడ్డీవ్యాపారులు చేసిన దాడిలో తన తండ్రి షోబరన్ మృతి చెందాడు. ఈ ఘటన శిబు సోరెన్పై తీవ్ర ప్రభావం పడింది. హజారిబాగ్ లోని గోలా హైస్కూల్లో శిబు సోరెన్ మెట్రిక్యులేషన్ పూర్తిచేశారు. రూపి సోరెన్ను జనవరి 1, 1962లో వివాహమాడారు. వీరికి నలుగురు సంతానం, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె పెద్ద కుమారుడు దుర్గా సోరెన్ 2009లో మృతి చెందారు. కుమార్తె అంజని జెఎంఎం ఓడిశా యూన్ ట్కు నాయకత్వం వహిస్తుంది. ఆయన చిన్న కుమారుడు బసంత్ సోరెన్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఇక మరో కుమారుడు హేమంత్ సోరెన్ జార్ఖండ్ రాష్ట్రానికి ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్నారు. శిబు సోరెన్ మృతితో గిరిజనుల గొంతు వినిపించే జార్ఖండ్ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు దారితీసిన ఓ రాజకీయ శకం ముగిసింది. శిబు 'డిషోమ్ గురు' (దేశ నాయకుడు) గా విస్తృతంగా ప్రసిద్ధి చెందారు. గిరిజనుల హక్కుల కోసం నిరంతరాయంగా పోరాడిన నేతగా ఆయన గుర్తింపు పొందారు. అలాగే ప్రాంతీయ, జాతీయ రాజకీయాల్లో కూడా కీలక పాత్ర పోషించారు. 1973లో ట్రేడ్ యూనియన్ నాయకుడు ఎ. కె. రారు, బిహారీ మహతోలతో కలిసి శిబుసోరెన్ జార్ఖండ్ ముక్తి మోర్చా జెంఎంఎంను స్థాపించారు. ఆయన నాయకత్వంలో గిరిజన రాష్ట్రం జార్ఖండ్ కోసం జెఎంఎం పార్టీ ప్రధాన శక్తిగా ఎదిగింది. ప్రత్యేక రాష్ట్రం కోసం చోటానాగపూర్, సంతల్ పరగణ ప్రాంతాలలో ఈ పార్టీ బలమైన మద్దతును కూడగట్టుకుంది. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడి.. వారి కలను సాకారం చేసుకున్నారు. వీరి ఆధ్వర్యంలో దశాబ్దాల తరబడి సాగించిన ఆందోళనల తర్వాత నవంబర్ 15, 2000 సంవత్సరంలో జార్ఖండ్ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. శిబు రాజకీయ జీవితం 1980లోనే మొదలైంది. 1980లో ఏడవ లోక్సభఎన్నికల్లో దుమ్కా స్థానం నుంచి ఆయన పోటీ చేసి గెలిచారు. ఈ స్థానం నుంచే ఆయన పలుమార్లు గెలిచారు. ఆయన 2020లో రాజ్యసభకు ఎంపీగా కూడా పనిచేశారు. అక్టోబర్ 2024లో గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖకు సంబంధించిన కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు.శిబుసోరెన్ మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. అయితే ఎప్పుడూ పూర్తికాలం ఆ బాధ్యతల్లో లేరు. కేవలం కొన్నిరోజులు లేక.. కొన్ని నెలలే ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యల్లో ఉన్నారు.మొదటి సారి 2 మార్చి 2005 -- 2005 మార్చి 12వరకు,రెండవ సారి27 ఆగష్టు 2008 -- 2009 జనవరి 18 వరకు మూడవ సారి 30 డిసెంబర్ 2009 -- 2010 మే 31వరకు ఆయన సిఎంగా పదవిలో ఉన్నారు. యుపిఎ-1 హయాంలో 2004-2006 మధ్య మూడుసార్లు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖామంత్రిగా పనిచేశారు. ఆయన కేంద్ర మంత్రివర్గంలో ఉన్న సమయంలో.. చట్టపరమైన ఇబ్బందులను ఎదుర్కొన్నారు. 1975 చిరుదిహ్ ఊచకోత కేసుకు సంబంధించి సోరెన్పై 2004లో అరెస్టు వారెంట్ జారీ చేయబడింది. దీంతో అతను కొంతకాలం అజ్ఞాతంలోకి వెళ్లారు. అయితే ఆయన అరెస్టు అయిన తర్వాత కొంతకాలం కస్టడీలో ఉన్నారు. ఆ తర్వాత బెయిల్ పొందిన తర్వాత తిగిరి మంత్రివర్గంలోకి తీసుకున్నారు. మార్చి 2008లో ఆయన ఈ కేసులో నిర్దోషిగా విడుదలయ్యారు. 994లో తన మాజీ కార్యదర్శి శశినాథ్ ఝా కిడ్నాప్ మరియు హత్య కేసులో సోరెన్ నవంబర్ 2006లో దోషిగా నిర్ధారించబడ్డారు. 1993లో పి.వి నరసింహారావు ప్రభుత్వంపై జరిగిన అవిశ్వాస తీర్మానం సందర్భంగా రాజకీయ పలుకుబడి కలిగిన ఝా నోరు మూయించేందుకు అతనిని శిబు సోరెన్ హత్య చేశారని సిబిఐ ఆరోపించింది. అయితే సోరెన్ ఈ కేసులో నిర్దోషిగా విడుదలయ్యాడు.ఏప్రిల్ 2018లో సుప్రీంకోర్టు శిబుసోరెన్ ను నిర్దోషిగా తేల్చింది. జూన్ 2007లో సోరెన్ను జైలుకు తీసుకెళుతున్నప్పుడు దేవఘర్ సమీపంలో ఆయన కాన్వాయిపై పేలుడు పదార్థాలు విసిరి హత్యాయత్నం జరిగింది. అయితే ఈ దాడిలో ఆయన తప్పించుకున్నారు. ఆయన రాజకీయ జీవితంలో అస్థిరతలు ఉన్నప్పటకీ జార్ఖండ్లో ఆయన ప్రభావం చెక్కుచెదరకుండా ఉంది. ఆయన ఏప్రిల్ 2025 వరకు 38 సంవత్సరాలు జెఎంఎం అధ్యక్షుడిగా నాయకత్వం వహించారు. ఆయన కుమారుడు హేమంత్ సోరెన్ మాజీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఉన్న ఆయన ఏప్రిల్లో అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. శిబుసోరెన్ దశాబ్దాల రాజకీయ జీవితం.. జార్ఖండ్ రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలుపుతుంది. గిరిజనుల గుర్తింపు, గౌరవం, స్వయంపాలన కోసం చేసిన ఆయన పోరాటం.. ముందు తరాలకు శాశ్వత వారసత్వంగా నిలిచిపోతుంది.జూన్ చివరి వారంలో కిడ్నీ సంబంధిత సమస్యతో శిబు సోరెన్ ఆసుపత్రిలో చేరారు. ఢిల్లీలోని గంగారాం ఆస్పత్రిలో కిడ్నీ సంబంధిత వ్యాధితో చికిత్స పొందుతూ శిబూ సోరెన్ 81 వయసులో ఆగస్టు 4వ తేదీన సోమవారం ఉదయం కన్నుమూశారు. గురూజీ అని ముద్దుగా పిలువబడే సోరెన్..ప్రత్యేక ఝార్ఖండ్ రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. గిరిజన, అణగారిని వర్గాల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారు.ప్రస్తుత ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ఆయన కుమారుడు.

# ఏం పిల్లడో ఎల్దమొస్తవ.. ఏం పిల్లో ఎల్దమొస్తవా

## -నేడు జానపద వాగ్గేయకారుడు వంగపండు ప్రసాదరావు వర్ధంతి

వంగపండు ప్రసాదరావు జానపద వాగ్గేయకారుడు, జననాట్యమండలి వ్యవస్థాపక అధ్యక్షుడు. అతను హేతువాది, ఉత్తరాంధ్ర గద్దర్ గా పేరు తెచ్చుకున్నాడు."ఏం పిల్లడో ఎల్దమొస్తవ.. ఏం పిల్లో ఎల్దమొస్తవా" అంటూ ఆయన సొంతంగా రాసి, పాడిన పాట తెలుగు రాష్ట్రంతో పాటు ఒకప్పుడు దేశంలోనే మారుమోగింది. "సికాకులంలో సీమలకొండకి.. ఏం పిలడో ఎల్దమొస్తవా.. చిలకలు కత్తులు దులపరిస్తయట.. సాలూరవతల సవర్లకొండకి.. ఏం పిలడో ఎల్దమొస్తవా.. సెవల పిల్లులే శంఖమూదెనట ..తెలంగాణా కొమరయ్య కొండకి అంటూ" శ్రీకాకుళ పోరాటం, ఇతర విప్లవ ఉద్యమాల నేపథ్యంలో రాసిన పాట చాల పాపులర్ అయ్యింది. భారతదేశంలోని అన్ని భాషలలోకి ఇతర దేశాలలోని వాళ్ల భాషల్లోకి ఈ పాటను అనువాదించుకొని పాడుకున్నారు అంటే ఈ పాట ఎంత పాపులర్ అయిందో తెలుసుకోవచ్చు. వంగపండు మూడు దశాబ్దాలలో 300కు పైగా పాటలు రాసాడు. అందులో 12 పాటలు అన్ని గిరిజన మాండలికాలతో పాటు తమిళం, బెంగాలీ, కన్నడ, హిందీ వంటి పది భారతీయ భాషలలోకి కూడా అనువదించారు కూడా. "యంత్రమెట్టా నడుస్తు ఉందంటే..." అనే పాట ఒక ఆచార్యునిచే ఇంగ్లీష్లో కూడా డబ్ చేసారు. అమెరికా, ఇంగ్లాండ్లో కూడా ఈ పాట సూపర్ హిట్ అయింది. విప్లవ కవిత్వంలో వంగపండు పాట ప్రముఖ పాత్ర వహించింది. వంగపండు ప్రసాదరావు విజయనగరం జిల్లా పార్వతీపురం దగ్గర పెదబొండపల్లిలో జూన్ 1943న జగన్నాథం, చినతల్లి దంపతులకు సామాన్య రైతు కుటుంబంలో జన్మించాడు. అతనికి ఇద్దరు తమ్ముళ్ళు, ముగ్గురు చెల్లెళు ు ఉన్నారు. అందరి కంటే అతనే పెద్దవాడు. అతని చిన్నతనంలో పంట నూర్పిళ్లప్పుడు రాత్రిపూట మా తాత వాళ్లు పొలం దగ్గరకి వెళితే అతను వాళ్లతో పోయేవాడు. అప్పుడు అతని తాత, నాయిన, పెదనాయిన దేవుళ్ల కథలు చెప్పేవారు.చిన్నతనంలో అతనికి చదువు పెద్దగా అబ్బలేదు. ఎస్ ఎస్ ఎల్ సీ ఫెయిల్ కావడంతో బొబ్బిలిలో ఐటీఐ చేశాడు. అప్పట్లో చైనా యుద్ధంలో పాల్గొనాలనే పిలుపు వస్తే ఆ ట్రైనింగ్ తీసుకున్నాడు. ఆ యుద్ధం ఆగిపోవడంతో ఊరుబాట పట్టాడు. అప్పటికే అతని తండ్రి ఊళ్లో భూమి అమ్మేసి రాయగఢలో భూమి కొన్నాడు. తన తండ్రికి వ్యవసాయంలో కొంతకాలం తోడుగా ఉన్నాడు. వారి భూమి అడవికి దగ్గరగా ఉండేది. దీంతో అక్కడి గిరిజనులతో పరిచయాలు, వారి పదాలు అతని పాటల్లో బాగా దొర్లాయి. ఈ పనుల్లో పడి తెలిసిన పల్లె పదాలతో తోచిన బాణీలు కట్టుకుని పాడుతుంటే ఊళ్లో అంతా 'ఓరేయ్ కవీ' అని అతనిని పిలిచేవారు. అప్పట్లో అర్థంకాని పదాలు రాస్తేనే కవిత్వం అనుకునేవాడు. అతను లల్లాయ పదాలతో పాటలు అల్లుకుపోయేవాడు. ప్రజలు అతని చేత పాటలు పాడించుకుని, సరదా పడేవారు. అంతవరకు అతనికి సరదా సరదాగా గడిచిపోయింది.ఉద్యమంలో...సవరించువివాహం చేసుకున్న తరువాత రెండు సంవత్సరాలకు మొదలైన నక్సల్బరీ ఉద్యమం అతనిలో పెద్ద మార్పు తీసుకొచ్చింది. ఎక్కడ ఉన్నా ఉద్యమం అతని జీవితం లో ఒక భాగమయింది. ఆ ఉద్యమంలో ఎంతో మందిని కలిసాడు. ఎందరో కష్టాలను ప్రత్యక్షంగా చూసాడు. జనాన్ని జాగృతం చేయడానికి వాటన్నిటినీ పాటగా రూపుకట్టాడు. ఆ ఊపులో 400కు పైగా జాన పద పాటలు రాసాడు. వాటిలో 200కు పైగా గీతాలు మంచి గుర్తింపు తెచ్చాయి. ఉద్యమంలోకి వెళ్లిన ఏడాదికే విశాఖ షిప్ యార్డులో ఫిట్టర్మన్గా ఉద్యోగం వచ్చింది. కానీ ఉద్యోగం కంటే ఉద్యమమే అతనికి ఆత్మ సంతృప్తిని చ్చింది. షిప్యార్డులో పని చేస్తూ ఉన్నా మనసంతా అతనికి ఉద్యమం వైపే ఉండేది. దీంతో పదిరోజులు పనికెళ్లడం, ఇరవై రోజులు పాటలు పాడు కుంటూ ఊళ్లలో తిరగడం చేసేవాడు. అలా కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఛత్తీస్గఢ్ , కర్ణాటక రాష్ట్రాలన్నీ తిరిగాడు. ఇలా తిరుగుతూ ఉంటే ఇంట్లో పూట గడవని స్థితి ఏర్పోడింది. ఒక పూట తింటే మరో పూట పస్తు ఉండే పరిస్థితి ఏర్పడింది. అయినా సరే అతను నమ్మిన సిద్ధాం తాన్ని వీడలేదు. ఆరేళ్ళు సర్వీసు ఉన్నా స్వచ్ఛంద పదవీవిరమణ చేసి పూర్తి స్థాయి ఉద్యమంలో కొనసాగాడు. మధ్య తరగతి కుంటుంబాలకు ఉద్యమాలు సరిపోవని అనుకున్నాడు. ఉద్యోగం వదు లుకున్నప్పుడు ఎంతో మానసిక క్షోభ అనుభవించాడు. ఇంట్లో నలుగురు పిల్లలు, భార్య. వారికి కనీసం కడుపు నిండా తిండి కూడా పెట్టలేనప్పుడు ఈ ఉద్యమాలెందుకన్న ఆలోచనలో మథనపడేవాడు. మళ్లీ కొన్నాళ్లు స్వంత గ్రామంలో వ్యవసాయం చేశాడు కానీ కలిసిరాలేదు. ఆకలి బాధ కోసం ఆత్మాభిమానం చంపుకోకూడద నిపించి మళ్లీ ఉద్యమం బాటే పట్టాడు.దర్శకులు టి.కృష్ణ, ఆర్. నారాయణమూర్తిలతో పాటు మరికొందరు వారి సినిమాలకు పాటలు రాయమని అతనిని కోరారు. అలా 30 సినిమాల వరకు రాశాడు. అలాగే ఆరేడు సినిమాల్లోనూ నటించాడు. కొన్ని సినిమాలకు పాటలు రాసే అవకాశాలొచ్చినా జననాట్యమండలి నిబంధనలకు కట్టుబడి రాయలేదు. సినిమాలకు ప్రాధాన్యం ఇచ్చి ఉంటే అతని జీవితం మరోలా ఉండేది.2017లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి ఉగాది సందర్భంగా కళారత్న పురస్కారం అందుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన విజయనగరం జిల్లా పార్వతీపురంలో 2020 ఆగస్టు 4న తన నివాసంలో గుండెపోటుతో కన్నుమూశాడు.తన జీవితమంతా ప్రజా ఉద్యమాలు, జానపద కళలకే వెచ్చించిన వంగపండు తుదిశ్వాస వరకు అత్యంత సాధారణ జీవితం గడిపారు.

ప్రజాపీక్షణం దినపత్రిక

SPORTS/ BUSINESS

04 మంగళవారం ఆగస్టు 2026

www.prajaveekshanam.in

# ముగిసిన కామన్వెల్త్ గేమ్స్ 2026

- 11 రోజుల పాటు సాగిన క్రీడా సంబరం - స్కాట్లాండ్ లోని గ్లాస్గో వేదికగా పోటీలు - కేవలం 10 క్రీడా విభాగాల్లో నిర్వాహణ - 74 దేశాలకు నుండి పాల్గొన్న క్రీడాకారులు - ఈసారి సత్తా చాటిన భారత క్రీడాకారులు - 13 స్వర్ణాలు, 17 రజతాలు, 9 కాంస్యాలు - పతకాల పట్టికలో భారత్ నాలుగో స్థానం - 2030లో కామన్వెల్త్ కు భారత్ ఆతిథ్యం - గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో నిర్వహణ



స్కాట్లాండ్ లోని గ్లాస్గో నగరంలో 11 రోజుల పాటు హోరాహోరీగా సాగిన కామన్వెల్త్ గేమ్స్ 2026 క్రీడలు ముగిశాయి. జూలై 23న ప్రారంభమైన ఈ ప్రతిష్టాత్మక పోటీలు ఆదివారం (ఆగస్టు 3) తెల్లవారుజామున ముగింపు వేడుకలతో ముగిశాయి. ఈసారి గ్లాస్గో నిర్వాహకులు బడ్జెట్ కారణాల వల్ల ఈవెంట్ల సంఖ్యను కుదించి, కేవలం 10 క్రీడా విభాగాల్లో మాత్రమే పోటీలను నిర్వహించారు. అయినప్పటికీ, 74 దేశాలకు చెందిన వేలాది మంది అథ్లెట్లు పాల్గొన్న ఈ క్రీడా వేడుకల్లో భారత అథ్లెట్లు తమ ప్రతిభతో ఆకట్టుకున్నారు. ప్రతిష్టాత్మక కామన్‌వెల్త్ గేమ్స్ 2026 పాయింట్స్ టేబుల్‌లో టాప్-5లో చోటు దక్కించుకోవడమే లక్ష్యంగా బరిలోకి దిగిన భారత్.. అనుకున్నది సాధించింది. భారత్ తరఫున రేసులో నిలిచిన క్రీడాకారులు అద్భుత ప్రదర్శనతో మొత్తం 39 పతకాలను కొల్లగొట్టారు. ఇందులో 13 పసిడి పతకాలు, 17 వెండి పతకాలు, 9 కాంస్య పతకాలు ఉన్నాయి. ఈ అద్భుత ప్రదర్శనతో భారత్ ఓవరాల్ పతకాల పట్టికలో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, కెనడాల తర్వాత స్థానంలో నిలిచి నాలుగో స్థానాన్ని కైవసం చేసుకుంది. గతంలో జరిగిన 2022 బర్మింగ్‌హామ్ కామన్వెల్త్ గేమ్స్‌తో పోలిస్తే ఈసారి పతకాల సంఖ్య తగ్గింది. 2022లో భారత్ 22 స్వర్ణాలు, 16 రజతాలు, 23 కాంస్యాలతో మొత్తం 61 పతకాలు సాధించి పతకాల పట్టికలో నాలుగో స్థానంలో నిలిచింది. అయితే గ్లాస్గో 2026 గేమ్స్‌లో భారత్‌కు పతకాలు తెచ్చిపెట్టే సాంప్రదాయ క్రీడలైన షూటింగ్, రెజ్లింగ్ (కుస్తీ), బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, హాకీలను తొలగించడం పతకాల సంఖ్య తగ్గడానికి ప్రధాన కారణమైంది. అడ్డంకులు ఎదురైనా, లభించిన పరిమిత అవకాశాల్లోనే భారత క్రీడాకారులు చూపిన పట్టుదల ప్రశంసనీయం. ముఖ్యంగా మహిళా అథ్లెట్లు ఎక్కువ సంఖ్యలో స్వర్ణాలు సాధించి సత్తాచాటారు. కామన్వెల్త్ క్రీడలు ముగియడంతో భారత అథ్లెట్లు తమ తర్వాతి లక్ష్యమైన ఏషియన్ గేమ్స్‌పై ఫోకస్ పెట్టారు. ఇక 2030లో జరిగే కామన్వెల్త్ గేమ్స్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. 2030 కామన్వెల్త్ గేమ్స్‌కు అహ్మదాబాద్ ఆతిథ్యం ఇవ్వనుంది. 2010లో ఢిల్లీలో కామన్వెల్త్ గేమ్స్‌కు విజయవంతంగా ఆతిథ్యం ఇచ్చిన భారత్, రెండోసారి ఈ బహుళ క్రీడల మహోత్సవాన్ని నిర్వహించనున్న దేశంగా నిలిచింది. ఆస్ట్రేలియా తర్వాత కామన్వెల్త్ గేమ్స్‌కు రెండుసార్లు ఆతిథ్యం ఇస్తున్న రెండో దేశంగా భారత్ చరిత్ర సృష్టించనుంది. అధికారిక బాధ్యతల బదిలీ కార్యక్రమంలో ఒలింపిక్ స్వర్ణ పతక విజేత నీరజ్ చోప్రా, భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అధ్యక్షురాలు పీటీ ఉష, గుజరాత్ ఉప ముఖ్యమంత్రి హర్ష్ సంఘవీ భారత తరఫున కామన్వెల్త్ జెండా, బ్యాటన్‌ను స్వీకరించారు. ఈ కార్యక్రమం ముగింపు వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.గ్లాస్గోలో బాధ్యతల బదిలీ కార్యక్రమం పూర్తికావడంతో ఇప్పుడు ప్రపంచ క్రీడాభిమానుల దృష్టి 2030 కామన్వెల్త్ గేమ్స్‌పై పడింది. శతాబ్ది సంచికకు ఆతిథ్యం ఇవ్వనున్న అహ్మదాబాద్ ప్రపంచ స్థాయి క్రీడా వేదికగా నిలిచేందుకు ఇప్పటికే సన్నాహాలు ప్రారంభించే అవకాశం ఉంది. 2010 ఢిల్లీ గేమ్స్ తర్వాత మరోసారి భారత్ కామన్వెల్త్ క్రీడలను నిర్వహించనున్న నేపథ్యంలో దేశ క్రీడా రంగంలో కొత్త అధ్యాయానికి నాంది పలికినట్లైంది.,..........

# గ్లాస్గో రెస్టారెంట్ క్షమాపణలు..




కశ్మీర్, ఈశాన్య రాష్ట్రాలు లేకుండా నాప్‌కిన్‌పై భారత మ్యాప్?ను ముద్రించిన గ్లాస్గో రెస్టారెంట్? సోమవారం క్షమాపణలు చెప్పింది. అంతేకాదు తమ లోగోను మారుస్తామని ప్రకటించింది. క్షమాపణలు చెప్పిన వెంటనే, సదరు రెస్టారెంట్? తన ఇన్?స్టాగ్రామ్ ఖాతాను డిలీట్ చేసింది. భారత బాక్సర్? లవ్లీనా బోర్గోహైన్? ఆ రెస్టారెంట్? లోగోపై భారతదేశ మ్యాప్ తప్పుగా ఉందని, కశ్మీర్?తోపాటు ఈశాన్య రాష్ట్రాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో సదరు రెస్టారెంట్ ఈ దిద్దుబాటు చర్యలు తీసుకుంది. కామన్వెల్త్ గేమ్స్?లో 10 పతకాలు (7 స్వర్ణాలు, 3 రజతాలు) సాధించిన భారత బాక్సింగ్ బృందం 'మిస్టరర్ సింగ్స్? ఇండియా, ది హోమ్ ఆఫ్ కర్రీ' అనే రెస్టారెంట్?కు వెళ్లింది. అయితే ఆ రెస్టారెంట్?లోని నాప్?కిన్?పై ముద్రించిన భారత మ్యాప్?లో ఈశాన్య రాష్ట్రాలు లేవని బాక్స్? లవ్లీనా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వీడియో కాస్త సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.మరో విషయం ఏమిటంటే, ఆ నాప్?కిన్?పై ముద్రించిన ఇండియా మ్యాప్?లో కశ్మీర్ కూడా లేదు. ?దీనిపై భారత బాక్సింగ్ ఫెడరేషన్ మండిపడింది. తర్వాత ఈ మ్యాప్ వివాదంపై స్కాట్లాండ్?లోని భారత ఎంబసీ కూడా స్పందించింది. ఒలింపిక్ పతక విజేత లవ్లీనా బోర్గోహెయిన్ మహిళల 75 కేజీల విభాగంలో రజత పతకాన్ని తన ఖాతాలో వేసుకున్న విషయం తెలిసిందే. ఆమె అసంపూర్తి భారత మ్యాప్?పై వ్యక్తం చేసిన అభ్యంతరానికి భారత బాక్సింగ్ సమాఖ్య (బీఎఫ్ఐ) అధ్యక్షుడు అజయ్ సింగ్ మద్దతు ప్రకటించారు. ఆ నాప్కిన్స్‌పై ముద్రించిన మ్యాప్‌లో కేవలం ఈశాన్య రాష్ట్రాలే కాకుండా, కశ్మీర్ కూడా లేదని మండిపడ్డారు. భారతదేశ పటాన్ని తప్పుల తడకగా ముద్రించడం, ప్రదర్శించడంపై అసహనం వ్యక్తం చేశారు. వెంటనే సదరు రెస్టారెండ్? యాజమాన్యం ఆ తప్పును సరిదిద్దుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భారత నిజమైన సరిహద్దులు స్పష్టంగా తెలిసేలా ఇండియా మ్యాప్?ను వెంటనే సరిచేయాలని ఆయన కోరారు. సోషల్ మీడియాలోనూ సదరు రెస్టారెంట్?పై విమర్శల వర్షం కురిసింది. దీనితో సదరు రెస్టారెంట్? తాజాగా క్షమాపణలు చెప్పడంతోపాటు తమ ఇన్?స్టాగ్రామ్ ఖాతాను డిలీట్ చేసింది. లోగోను కూడా మారుస్తామని ప్రకటించింది. "మా భారతీయ వారసత్వం, మూలాల పట్ల 'మిస్టర్ సింగ్స్ ఇండియా ' ఎంతో గర్వపడుతుంది. దాదాపు 32 ఏళ్లుగా మేము భారతీయులకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్నవారికి సేవలు అందిస్తున్నాం. మేము భారతదేశపు తప్పుడు మ్యాప్?ను ప్రదర్శించినందుకు బేషరతుగా క్షమాపణలు కోరుతున్నాము. దీనిని సరిదిద్దడానికి మేము తక్షణ చర్యలు తీసుకుంటాం. మరోసారి మా హృదయపూర్వక క్షమాపణలు. మేము ఎవరినీ బాధపెట్టాలని అనుకోలేదు. పైగా భారతీయ బృందానికి గర్వంగా సేవ చేయాలని అనుకుంటున్నాము" అని సదరు రెస్టారెంట్ పేర్కొంది. "సరైన మ్యాప్?తో మేము లోగోను మారుస్తాం. కామన్వెల్త్ గేమ్స్?లో అద్భుతమైన విజయాలు సాధించిన తర్వాత టీమ్ ఇండియాకు సేవ చేయడం మాకు దక్కిన గొప్ప గౌరవం, అదృష్టం. క్రీడాకారులు, అతిథులు అందరూ ఆ సాయంత్రాన్ని ఎంతగానో ఆస్వాదించారు. ఈ జ్ఞాపకాలు మాకు ఎప్పటికీ గుర్తుండిపోతాయి" అని సదరు రెస్టారెంట్? ఓ అధికారిక ప్రకటన విడుదల చేసింది.



# డబ్ల్యూఎఫ్ఐ మాజీ చీఫ్ బ్రిజ్ భూషణ్‌కు రిలీఫ్

రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియామాజీ చీఫ్, బీజేపీ మాజీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌కు ఢిల్లీ కోర్టులో భారీ ఊరట లభించింది. ఆరుగురు మహిళా రెజ్లర్ల ఫిర్యాదు మేరకు నమోదైన లైంగిక వేధింపుల కేసులో బ్రిజ్ భూషణ్‌తోపాటు.. డబ్ల్యూఎఫ్ఐ అసిస్టెంట్ సెక్రటరీగా పని చేసిన వినోద్ తోమర్‌లను ఢిల్లీ న్యాయస్థానం నిర్దోషులుగా తేల్చింది. ఢిల్లీ రోజ్ అవెన్యూ కోర్టులో అడిషనల్ చీఫ్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ అశ్వినీ పన్వార్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కేసులో వాదనలు విన్న న్యాయస్థానం గురువారం తన తుది తీర్పును రిజర్వ్ చేసింది. మహిళా రెజ్లర్ల ఫిర్యాదు మేరకు ఢిల్లీ పోలీసులు బ్రిజ్ భూషణ్‌పై 2023 జూన్ 15న ఛార్జ్‌షీట్ నమోదు చేశారు. ఐపీసీ 354, 354ఏ, 354డీ, 506 సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదైంది. 2024 మే నెలలో బ్రిజ్ భూషణ్‌పై లైంగిక వేధింపులు, నేరపూరిత బెదిరింపుల కింద అభియోగాలు నమోదు చేయాలని న్యాయస్థానం పోలీసులను ఆదేశించింది. అయితే ఆరుగురు ఫిర్యాదుదారుల్లో ఒకరు చేసిన ఆరోపణల నుంచి ఆయనకు విముక్తి కల్పించింది. డబ్ల్యూఎఫ్ఐ మాజీ అసిస్టెంట్ సెక్రటరీ వినోద్ తోమర్‌పైనా అభియోగాలు నమోదు చేయాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసు విచారణ సమయంలో బ్రిజ్ భూషణ్, తోమర్ ఇద్దరూ బెయిల్ మీద బయట ఉన్నారు. మూడేళ్ల క్రితం భారత ప్రముఖ రెజ్లర్లు బ్రిజ్ భూషణ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు చేస్తూ.. నిరసనలు చేపట్టడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. బ్రిజ్ భూషణ్‌ను అరెస్ట్ చేయాలనే డిమాండ్‌తో రెజ్లర్లు చేపట్టిన ఆందోళన అప్పట్లో దేశ ప్రజల దృష్టిని ఆకర్షించింది. రెజ్లర్లపై వేధింపులకు పాల్పడేందుకు తన లభించిన ప్రతి అవకాశాన్ని బ్రిజ్ భూషణ్ ఉపయోగించుకున్నాడని ఢిల్లీ పోలీసులు 2023 సెప్టెంబర్లో కోర్టుకు తెలిపారు. తాజాగా కోర్టు తీర్పు అనంతరం బ్రిజ్ భూషణ్ మీడియాతో మాట్లాడారు. తాను ఏ తప్పు చేయలేదని, తనపై కుట్ర పన్నారని తాను మొదటి నుంచి చెబుతున్నానని.. తాను తప్పు చేశానని తేలితే తనకు తానుగా ఉరి వేసుకుంటానని మొదటి రోజు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. కోర్టు తనను నిర్దోషిగా తేల్చిందని.. ఇది తనకు, తన అనుచరులకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ రోజు తనకు ఎంతో సంతోషకరమైన రోజని ఆయన తెలిపారు. హక్కుల ఉల్లంఘనకు గురి అవుతోన్న జూనియర్ అథ్లెట్ల కోసం తాము పోరాడామని బ్రిజేష్ చెప్పుకొచ్చారు.



# టీమిండియా సరికొత్త టెస్ట్ మిషన్

- ఆగస్టు 15 నుంచి ప్రారంభం కానున్న శ్రీలంక పర్యటన - ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసుపై దృష్టి

జింబాబ్వే పర్యటన తర్వాత భారత జట్టుకు కొన్ని రోజుల పాటు విరామం దొరికింది. ఈ బ్రేక్ అనంతరం భారత క్రికెట్ జట్టు మళ్లీ సుదీర్ఘ ఫార్మాట్‌పై దృష్టి సారించింది. ఆగస్టు 15 నుంచి ప్రారంభం కానున్న శ్రీలంక పర్యటనతో టీమిండియా సరికొత్త టెస్ట్ మిషన్‌ను ప్రారంభించనుంది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ నాయకత్వంలోని భారత జట్టుకు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసులో నిలవాలంటే ఈ సిరీస్ అత్యంత కీలకంగా మారింది. ప్రస్తుతం డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో ఐదో స్థానంలో ఉన్న భారత్ ఖాతాలో ఇంకా తొమ్మిది టెస్టులు మిగిలి ఉన్నాయి. ఇందులో శ్రీలంకతో 2 టెస్టులు, న్యూజిలాండ్ పర్యటనలో 2 టెస్టులు, ఆస్ట్రేలియాతో స్వదేశంలో జరిగే 5 టెస్టుల సిరీస్ ఉన్నాయి. ఈ తొమ్మిది మ్యాచ్‌లలో కనీసం 7 నుంచి 8 మ్యాచ్‌లు గెలిస్తేనే టాప్-2లో నిలిచి ఫైనల్ అర్హత సాధించే అవకాశాలు సజీవంగా ఉంటాయి. ప్రస్తుతం ఈ రేసులో ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా జట్లు ముందంజలో ఉన్నాయి.కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత గంభీర్ నేతృత్వంలోని టీమిండియా న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా సిరీస్‌లలో ఓటములను చవిచూసింది. దీంతో ఆయన కోచింగ్ సామర్థ్యంపై పలు ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఇదే అంశంపై భారత మాజీ వికెట్ కీపర్, వ్యాఖ్యాత దీప్ దాస్‌గుప్తా స్పందిస్తూ.. గంభీర్‌కు ఇది నిప్పులాంటి పరీక్ష అని వ్యాఖ్యానించారు."జట్టు ఆశించిన స్థాయిలో రాణించనప్పుడు హెడ్ కోచ్, కెప్టెన్, మేనేజ్‌మెంట్‌ను ప్రశ్నించడం సహజం. 2011-12 తర్వాత మనం స్వదేశంలో సిరీస్ కోల్పోవడమే కాకుండా, న్యూజిలాండ్‌తో వరుస ఓటములను చూశాం. గత మూడు సిరీస్‌లలో రెండింటిని కోల్పోయాం కాబట్టి ఒత్తిడి ఉండటం ఖాయం. అయితే గంభీర్, శుబ్‌మన్ గిల్‌లతో పాటు భారత ఆటగాళ్లకు ఒత్తిడిని ఎలా జయించాలో బాగా తెలుసు" అని ఐఏఎన్ఎస్ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దాస్‌గుప్తా పేర్కొన్నారు. జట్టులో జరుగుతున్న మార్పులపై దాస్‌గుప్తా తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. "న్యూజిలాండ్ టెస్ట్ సిరీస్ నుంచి జట్టులో మార్పుల ప్రక్రియ ప్రారంభమైంది. అయితే ఈ మార్పులు ఏ దిశగా సాగుతున్నాయనే దానిపై నాకు కాస్త అయోమయం ఉంది. జట్టు ప్రయాణిస్తున్న తీరుపై స్పష్టమైన అవగాహన కనిపించడం లేదు" అని ఆయన అన్నారు.ముందున్న కఠినమైన పర్యటనల గురించి హెచ్చరిస్తూ.. "ప్రస్తుత పరిస్థితుల్లో టీమిండియాకు ఏ టెస్టు సిరీస్ కూడా తేలికైంది కాదు. ముఖ్యంగా శ్రీలంక, న్యూజిలాండ్ పర్యటనలు ఎల్లప్పుడూ సవాల్‌తో కూడుకున్నవే. మిగిలిన 9 టెస్టుల్లో కనీసం 7 మ్యాచ్‌లు గెలవడం అంత సులభం కాదు. గత మూడు సిరీస్‌లలో రెండింటిని కోల్పోయిన నేపథ్యంలో ఏ ప్రత్యర్థినీ, ఏ పరిస్థితినీ తక్కువగా అంచనా వేయడానికి వీల్లేదు" అని దాస్‌గుప్తా ముగించారు.

ప్రజావీక్షణం దినపత్రిక

# నితిన్ హీరోగా నాని మూవీ

అలియాస్ రుక్మిణీ అనే టైటిల్ హీరోగా వరుస విజయాలతో దూసుకుపోతూనే, అభిరుచి గల చిత్రాలను నిర్మిస్తూ నిర్మాతగానూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నాడు నేచురల్ స్టార్ నాని. ఇప్పుడు మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. తాజాగా నాని సమర్పణలో హీరో నితిన్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న కొత్త చిత్రానికి 'అలియాస్ రుక్మిణీ ' అనే విభిన్నమైన టైటిల్‌ను ఖరారు చేస్తూ చిత్రబృందం ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేసింది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ సినీ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది.ఈ చిత్రానికి యువ దర్శకుడు మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. కథలో కొత్తదనం, ఆసక్తికరమైన కాన్సెప్ట్ ఉన్నట్లు టైటిల్ గ్లింప్స్ ద్వారా మేకర్స్ హింట్ ఇచ్చారు. ముఖ్యంగా ఈ వీడియోకు నాని అందించిన వాయిస్ ఓవర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్లింప్స్ ప్రారంభంలో నితిన్ ఇంజినీరింగ్ పుస్తకాల మధ్య నిద్రపోతూ కనిపిస్తాడు. అయితే అతని ముందు కనిపించే పుస్తకాల పేర్లు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. 'గరం గోపాల్', 'ఆమెకు ఆమెంటే ఇష్టం', 'వత్రం వెంకన్న' వంటి వినూత్న శీర్షికలతో ఉన్న పుస్తకాలను చూపిస్తూ వాటి రచయితగా 'రుక్మిణి' అనే పేరును ప్రస్తావిస్తారు. దీంతో ఈ రుక్మిణి ఎవరు? అనే ఆసక్తి ప్రేక్షకుల్లో పెరుగుతుంది.ఆ సమయంలో నాని వాయిస్ ఓవర్‌లో రుక్మిణి గురించి వివరిస్తుండగా, చివర్లో నితిన్ 'ఆమె నా భార్య' అని చెప్పడం గ్లింప్స్‌కు ఆసక్తికర ముగింపునిచ్చింది. ఈ ఒక్క డైలాగ్‌తోనే సినిమా కథపై మరింత క్యూరియాసిటీ పెరిగింది. 'అలియాస్ రుక్మిణి' అనే టైటిల్ వెనుక ఉన్న రహస్యం ఏమిటి? రుక్మిణీ పాత్ర కథలో ఎంత కీలకమనే అంశాలపై చర్చ మొదలైంది. నితిన్ కెరీర్‌లో ఇది మరో విభిన్నమైన కథాంశంతో తెరకెక్కుతున్న చిత్రం అని తెలుస్తోంది.

# స్పైడర్ మ్యాన్ కెలక్షన్ల దూకుడు

టామ్ హాలెండ్, జెండయా ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'స్పైడర్ మ్యాన్: బ్రాండ్ న్యూ డే' జులై 30న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా రికార్డులు తిరగరాస్తోంది. మొదటి వారంలోనే 900 మిలియన్ డాలర్లలకు పైగా వసూళ్లు చేసినట్లు టీమ్ పేర్కొంది. ఇప్పటి వరకూ బాక్సాఫీస్ వద్ద 927 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.8,830 కోట్లు) వసూళ్లు చేసింది. దీంతో ప్రపంచ సినిమా చరిత్రలోనే రెండో అతిపెద్ద గ్లోబల్ ఓపెనింగ్ సాధించిన చిత్రంగా రికార్డు సృష్టించింది. సుమారు 225 మిలియన్ డాలర్లతో (సుమారు రూ.2,100కోట్లు) రూపొందిన ఈ సినిమా, విడుదలైన మొదటి వీకెండ్‌లోనే బ్జడెట్‌ను అధిగమించి భారీ విజయాన్ని నమోదు చేసింది. 2019లో వచ్చిన 'అవెంజర్స్: ది ఎండ్‌గేమ్' (1.2 బిలియన్ డాలర్లు) (రూ.11వేల కోట్లు) వసూళ్లు చేసి దీని కంటే ఎక్కువ ఓపెనింగ్ సాధించిన చిత్రంగా మొదటి స్థానంలో ఉంది. మార్వెల్ సినిమాటిక్ యూనివర్స్‌లో 38వ చిత్రంగా తెరకెక్కిన 'స్పైడర్ మ్యాన్'కు ఇండియాలోనూ మంచి ఆదరణ లభిస్తోంది. ఇక్కడ ఈ చిత్రానికి రూ.310కోట్లు వచ్చినట్లు మూవీ టీమ్ వెల్లడించింది. ఇక ఈ డిసెంబర్‌లో మార్వెల్ స్టూడియోస్ నుంచి రానున్న 'అవెంజర్స్: డూమ్స్‌డే'కు ముందు ఈ 'స్పైడర్ మ్యాన్' బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలవడంతో భారీ ఉత్సాహం నెలకొంది.

# దంపతుల మధ్య అనురాగం నిత్యనూతనం



విశ్వనాథ్ అండ్ సన్స్ హీరో సూర్య ప్రముఖ నటుడు సూర్య, మమితా బైజు ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'విశ్వనాథ్ అండ్ సన్స్' వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఆగస్టు 14న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ఆడియో విడుదల వేడుకలో హీరో సూర్య ప్రేమ, పెళ్లి, దంపతుల మధ్య పరస్పర గౌరవం గురించి మాట్లాడారు. ప్రేమ అనేది పెళ్లితో ముగిసిపోయేది కాదు. బంధంలో అనురాగం ప్రతిరోజూ వ్యక్తమవ్వాలి. భాగస్వామిని జీవితాంతం ప్రతి రోజూ ప్రేమిస్తూనే ఉండాలి. ఆమెతో 20 ఏళ్లు గడిపినా కూడా ప్రేమ తగ్గకూడదు. ఎప్పుడూ ఒకరికొకరు గౌరవించుకోవాలి. వయసు పెరిగే కొద్దీ మనుషుల్లో మార్పులు సహజం. 25, 30 ఏళ్ల వయసులో ఉండే ఆలోచనలు, ప్రాధాన్యతలు తర్వాత మారిపోతాయి. జీవితం ఎలా ఉన్నా.. మన భాగస్వామిపై ఉండే ప్రేమ, ఆప్యాయత మాత్రం ఎప్పటికీ మారకూడదని చెప్పారు. సమాజంలో, కుటుంబంలో మహిళల పాత్రను, వారి త్యాగాలను సూర్య ప్రస్తావించారు. 'ప్రతి కుటుంబంలో పురుషుడి కంటే మహిళలు ఎక్కువ కష్టపడతారు. ఇల్లు చూసుకోవడం, పిల్లలకు జన్మనివ్వడం వంటి విషయాల్లో వారు ఎన్నో త్యాగాలు, సర్దుబాట్లు చేస్తారు. వాటికి ఎప్పుడూ గౌరవం ఇవ్వాలి. ప్రేమ పంచడంతో పాటు వాళ్లకు గౌరవం ఇవ్వడమూ ముఖ్యమని సూర్య చెప్పారు.ఈ కార్యక్రమంలో హీరోయిన్ మమితా బైజుమాట్లాడుతూ, చిన్నప్పటి నుంచి తనకు సూర్య అంటే ఎంతో ఇష్టమని వెల్లడించారు. 'గతంలో సూర్యతో పనిచేసే మంచి అవకాశాన్ని కోల్పోయాను. కానీ దేవుడి దయ వల్ల ఈ సినిమాలో నటించే ఛాన్స్ వచ్చింది. ఆయనతో కలిసి పనిచేయడం ఎంతో సంతోషంగా ఉంది. ఆయన నిజమైన జెంటిల్‌మన్' అని మమితాబైజు అన్నారు. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన ఈ చిత్రంలో రాధికా శరత్‌కుమార్, రవీనా టాండన్, నాజర్ కీలక పాత్రలు పోషించారు.

# వారణాసి కథలో భారీ బలముందు

## అందుకే ఐమ్యాక్స్ ఫార్మాట్ ఎంచుకున్నా దర్శకధీరుడు జక్కన్న వెల్లడి




స్టార్ హీరో మహేశ్‌బాబు కథానాయకుడిగా ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ అడ్వెంచర్ ఫిల్మ్ 'వారణాసి'లో ప్రియాంక చోప్రా కథానాయిక. పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. టైమ్ ట్రావెల్ కథాంశం, భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ మూవీకి సంబంధించిన కీలక అప్‌డేట్‌ను జక్కన్న పంచుకున్నారు. ఇటీవల ఓ ఇంటర్నేషనల్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో 'వారణాసి' ప్రస్తుత పరిస్థితితో పాటు, ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఇప్పటికే 'వారణాసి' 80 శాతం షూటింగ్ పూర్తయింది. ఇంకా 20శాతం ఉంది. ఈ సినిమాకు సంబంధించి కీలక సన్నివేశాలు, యాక్షన్ సీక్వెన్స్ పూర్తి చేశాం. మిగిలినవి చిన్న చిన్న సన్నివేశాలే. 2022 నుంచి 'వారణాసి' కథను డెవలప్ చేయడం మొదలు పెట్టాం. అంటే దాదాపు నాలుగున్నరేళ్లు పట్టిందని వివరించారు. వారణాసి' గురించి అన్నీ ఇప్పుడే చెప్పలేం. 'ఇండియానా జోన్స్' అంటే నాకు చాలా ఇష్టం. ఆ కథ, హీరో చేసే సాహసాలు చిన్న పిల్లలకు నచ్చుతాయి. నాకూ సరదాగా అనిపిస్తాయి. కథ, దాని నేపథ్యం తెలియకుండా ప్రేక్షకులు సినిమాను ఆస్వాదించలేరని నా అభిప్రాయం. అందుకే 'వారణాసి'కి సంబంధించి వీడియో ప్రత్యేకంగా ఉండేలా గ్లింప్స్‌ను విడుదల చేశాం. దీన్ని మీరు పరిశీలిస్తే, కథ వారణాసిలో మొదలై అంటార్కిటికా, ఆఫ్రికాల్లో ప్రయాణించి రామాయణ కాలానికి తీసుకెళ్తుంది. మళ్లీ వారణాసికి తీసుకొస్తుందన్నారు. ఇక ఈ కథలో ఉన్న భారీదనమే ఐమ్యాక్స్ ఫార్మాట్‌లో తీయడానికి కారణం. అంటార్కిటికాలో 300 అడుగులకు పైగా ఉన్న భారీ మంచు కొండ, రామాయణంలోని భారీ వానర సేన ఇలా ఎన్నో కీలక సన్నివేశాలు ఇందులో ఉన్నాయి. అవన్నీ అద్భుతంగా, విశాలంగా చూపించాలంటే ఐమ్యాక్స్ సరైనదనిపించింది. దీని వల్ల సినిమాకు అదనపు హంగు జోడించినట్లైందన్నారు. ఐమ్యాక్స్ కెమెరాలను పూర్తిగా వాడిన దర్శకుడు క్రిస్టఫర్ నోలన్. ఆయనంటే నాకు చాలా ఇష్టం. నోలన్‌ను నేనెప్పుడూ కలవలేదు. హాలీవుడ్ సినిమాలంటే నాకు ఆసక్తి. చిన్నప్పటి నుంచి వాటిని చూస్తూ పెరిగాను. ఆ ప్రభావం నా సినిమాలపై ఉంటుంది. నా సినిమాలను హాలీవుడ్ చిత్రాలతో పోలుస్తుంటారు. అందుకు నేనెప్పుడూ ఇబ్బంది పడనని అన్నారు. గత చిత్రానికి భిన్నంగా జక్కన్న 'వారణాసి'ని పరుగులు పెట్టిస్తున్నట్లు తాజా అప్‌డేట్ చూస్తే అర్థమవుతోంది. ఒకవైపు షూటింగ్ చేస్తూనే మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా వేగంగా చేస్తున్నారు. పలు అంతర్జాతీయ వీఎఫ్ఎక్స్ కంపెనీలు ఈ సినిమా కోసం పనిచేస్తున్నాయి. దుర్గా ఆర్ట్స్ పతాకంపై కేఎల్. నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ఈ మూవీని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.




# ఎల్లమ్మలో పర్షిగా దేవిశ్రీ ప్రసాద్ లుక్ విడుదల




దిల్ రాజు సమర్పణలో, 'రాక్‌స్టార్' దేవి శ్రీ ప్రసాద్, వేణు యెల్దండి, శిరీష్, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ 'ఎల్లమ్మ' నుంచి పర్షిగా దేవి శ్రీ ప్రసాద్ ఫస్ట్ లుక్ రిలీజ్ అయ్యింది. బలగంతో క్రేజ్ సంపాదించుకున్న దర్శకుడు వేణు యెల్దండి మరో ప్రతిష్టాత్మక చిత్రం ఎల్లమ్మను నిర్మిస్తున్నాడు. గతకొంతకాలంగా ఎల్లమ్మపై అనేక ఊహాగానాలకు తెరదించుతూ.. దేవిశ్రీప్రసాదన్‌ను హీరోగా ఎంపిక చేశారు. ఇందులో పర్షిగా అతను లుక్‌ను విడుదల చేశారు.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com